ఉద్యమ నిధి కోసం భిక్షాటన

విశాలాంధ్ర, తెనాలి : అంగన్వాడీలు కార్యకర్తలు పెద్దసంఖ్యలో ధర్నా శిబిరం నుండి పట్టణంలో ప్రదర్శనలు నిర్వహించారు. ఉద్యమ నిధి కోసం భిక్షాటన చేస్తూ విరాళాలు సేకరించారు. తమ పోరాటానికి ప్రజలు మద్దతు తెలియజేయాలని నినాదాలు చేశారు. సిఐటీయు జిల్లా నాయకుడు కొల్లిపర బాబూ ప్రసాద్ మాట్లాడుతూ అంగన్వాడీల కోర్కెలకు ప్రజా మద్దతు లభించిందని స్పందించి విరాళాలు అంద జేశారని చెప్పారు. ప్రభుత్వం వెంటనే స్పందించి వారి కోర్కెలను పరిష్కరించాలని ప్రజలు ప్రకటించారని అన్నారు. యూనియన్ జిల్లా అధ్యక్షురాలు ఎవియన్ కుమారి మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాలు తెరిచినా పిల్లలను పంపించుటకు తల్లిదండ్రులు సిద్ధంగా లేరని, గర్భిణీ స్త్రీలు పిల్లల ఇబ్బందులు దృష్టిలో పెట్టుకొని తమ కోర్కెలు ఆమోదించి సమ్మె విరమింపచేయాలని కోరారు. కార్యక్రమానికి సిఐటీయు తెనాలి డివిజన్ కార్యదర్శి షేక్ హుస్సేన్‌వలి, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు మొలకా శివసాంబిరెడ్డి, పావని, అనూరాధ, సరోజిని పాల్గొన్నారు.

సింహాద్రి వెంకటేశ్వరరావును పరామర్శించిన సీపీఐ నాయకులు

విశాలాంధ్ర-మంగళగిరి : మంగళగిరి మండలం రేవెంద్రపడు గ్రామ సీపీఐ సీనియర్ నాయకుడు సింహాద్రి వెంకటేశ్వరరావు హార్ట్ సర్జరీ చేయిచుకొని హాస్పటల్ నుంచి డిశ్చార్జ్ అయ్యి ఇంటికి వచ్చిన విషయం తెలుసుకొని పెద్దవడ్లపూడి, రెవెంద్రపాడు గ్రామ సీపీఐ నాయకులు సింహాద్రి వెంకటేశ్వరావుని పరామర్శించి ఆయన ఆరోగ్యం పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్యం జాగ్రత్తగా చూసుకోవాలని పూర్తిగా విశ్రాంతి తీసుకోవాలని సూచించారు. పరామర్శించిన వారిలో సైకం శివయ్య, సయ్యద్ కరీముల్లా షా, నాగళ్ళ వెంకట్రావు తదితరులు ఉన్నారు.

మహోన్నత వ్యక్తి సంత్ గాడ్గే బాబా

కుమ్మర క్రాంతికుమార్

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: స్వచ్ఛ భారత్ పితామహుడు, బి.ఆర్ అంబేద్కర్ గురువు, అణగారిన వర్గాల ఆశాజ్యోతి, విద్యతోనే వెనకబడిన వర్గాల తలరాతలు మారుతాయని 150 విశ్వ విద్యాలయాలు స్థాపించిన మహోన్నతమైన వ్యక్తి 'సంత్ గాడ్గే బాబా' వర్ధంతి సందర్భంగా ఆ మహనీయుడు సేవలను స్మరించుకుంటూ బుధవారం బీసీ సంక్షేమ సంఘ రాష్ట్రం యువజన కార్యాలయంలో గాడ్గే చిత్ర పటానికి బీసీ సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర యువజన అధ్యక్షులు కుమ్మర క్రాంతి కుమార్ పూల మాల వేసి ఘన నివాళి అర్పించారు. క్రాంతికుమార్ మాట్లాడుతూ....గాడ్గే బాబా ఆధ్యాత్మిక విషయాలను బోధించడంతో పాటుగా సాంఘిక సమస్యల గురించి ప్రజల్లో చైతన్యం కలిగించడం, సేవాకార్యక్రమాలు చేపట్టడం వంటివి చేసేవారు. జ్యోతీరావ్ ఫులే అనంతరం మహారాష్ట్రలో అత్యంత సామాజిక కార్యకర్తగా పేరుగాంచిన వ్యక్తులలో గాడ్గే బాబా ఒకరు అని కొనియాడారు. రాష్ట్ర యువజన ప్రధాన కార్యదర్శి కొల్లూరి హనుమంతరావు, బీసీ యువ నాయకులు వేణు, నాయక్ పాల్గొన్నారు.

అభివృద్ధి పనులు పరిశీలించిన ఎమ్మెల్యే కిలారి

విశాలాంధ్ర-పొన్నూరు : పొన్నూరు పట్టణం జీబీసీ రోడ్డు విస్తరణ అభివృద్ధి పనులను బుధవారం ఎమ్మెల్యే కిలారి రోశయ్య పరిశీలించారు. ఆర్అండ్‌బి ఏఈ రాంబాబును పనులు ఏ మేరకు జరుగుతున్నాయని వివరాలు అడిగి తెలుసుకున్నారు. నాణ్యతా ప్రమాణాలు పాటించి పనులను త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. అభివృద్ధి పనులకు సహకరించిన గృహ యజమానులు, వ్యాపారస్తులను ఎమ్మెల్యే కిలారి అభినందించారు.

సెయింట్ జోసెఫ్ హైస్కూల్ విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర-పెదకాకాని : మినిస్ట్రీ ఆఫ్ పవర్ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా, నేషనల్ ఎనర్జీ కన్జర్వేషన్ వీక్ వారి ఆధ్వర్యంలో ఈ నెల 14 నుంచి 20వ తేదీ వరకు జరిగిన షార్ట్ వీడియో కాంపిటేషన్‌లో మండల కేంద్రమైన పెదకాకానిలోని సెయింట్ జోసెఫ్ స్కూల్ విద్యార్థులు రాష్ట్రస్థాయిలో ప్రథమ బహుమతి, రూ.20 వేల నగదు బహుమతిని కైవసం చేసుకున్నట్లు పాఠశాల ప్రిన్సిపల్ సిస్టర్ సంధ్యారాణి, కరస్పాండెంట్ రెజీనా వేరి బుధవారం జరిగిన విలేకరుల సమావేశంలో తెలిపారు. ఈ సందర్భంగా వారు ప్రతిభ కనబరిచిన విద్యార్థులను, శిక్షణ ఇచ్చిన ఉపాధ్యాయులను, వారిని ప్రోత్సహించిన తల్లిదండ్రులను అభినందించారు.

అంగన్‌వాడీల న్యాయమైన సమస్యలు పరిష్కరించాలి

విశాలాంధ్ర-అచ్చంపేట : మహిళలతో పెట్టుకున్న ఏ ప్రభుత్వం మనుగడ సాధించ లేదని అంగనవాడిలతో పెట్టుకున్న ఈ ప్రభుత్వానికి మనుగడ కష్ట మేనని పెద్దకూరపాడు నియోజకవర్గ సీపీఐ కార్యదర్శి, ఏఐటీయూసీ గౌరవాధ్యక్షులు మునగోటి శ్రీనివాసరావు అన్నారు. అంగన్‌వాడీ కార్యకర్తలు అచ్చంపేట మండల కేంద్రమైన తహశీల్దార్ కార్యాలయం వద్ద 9వ రోజు ఆందోళనలకు శ్రీనివాసరావు సంఘీభావం తెలిపారు. అనంతరం శ్రీనివాసరావు మాట్లాడుతూ లక్ష మంది అంగన్‌వాడీలు రోడ్డుకి ఆందోళన చేస్తుంటే ఈ ప్రభుత్వం పట్టించకపోవడం దుర్మార్గమన్నారు. పోరాటానికి సీపీఐ, ఏఐటీయూసీ సంపూర్ణ మద్దతు తెలియజేస్తున్నట్లు చెప్పారు. నియోజకవర్గ ఏఐటీయూసీ నాయకులు బండారు శ్రీనివాసరావు, అంగన్‌వాడీ వెల్ఫేర్ సీనియర్ నాయకులు రేవతి, శ్యామల, ఇందిరా, రమాదేవి, లక్ష్మి, మల్లీశ్వరి, నాగజ్యోతి పాల్గొన్నారు. తహశీల్దార్ కార్యాలయం వద్ద అంగన్‌వాడీల ఆధ్వర్యంలో వినూత్న రీతిలో వంటావార్పు నిర్వహించి భోజనాలు చేశారు.

తెనాలిలో గ్రాండ్ క్రిస్మస్

విశాలాంధ్ర, తెనాలి : తెనాలి పట్టణంలో ఐతానగర్, చినరావూరు, చెంచుపేట తదితర ప్రదేశాల్లో గ్రాండ్ క్రిస్మస్ వేడుకలు బుధవారం కొనసాగించారు. ఈ వేడుకల్లో తెనాలి శాసనసభ్యులు అన్నాబత్తుని శివకుమార్ పాల్గొని మాట్లాడుతూ క్రిస్మస్ వేడుకలు ప్రపంచ వ్యాప్తంగా నిర్వహించడం గొప్ప విశేషమని అన్నారు. ఈ క్రిస్మస్ వేడుకలను నిర్వహించుకుంటారని అభినందనలు తెలిపారు. 32వ వార్డులో ఇందిర నగర్ కాలనీలో వార్డు కౌన్సిలర్ కొమరాబత్తిన జయపాల్ ఆధ్వర్యంలో నిర్వహించిన సెమీ క్రిస్మస్ వేడుకల్లో ఆయన మాట్లాడారు. అదే రీతిలో కరుణామయు ప్రార్థన మందిరంలో గద్దం సన్నీ డానియల్ ఆధ్వర్యంలో నిర్వహించిన సెమీ క్రిస్మస్ వేడుకల్లో పాల్గొని సందేశమిచ్చారు.

9వ రోజు అంగన్‌వాడీ వర్కర్ల సమ్మె

మద్దతు తెలిపిన ఏఐటీయూసీ, సీఐటీయూ

విశాలాంధ్ర-నరసరావుపేట : పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావు పేటలో అంగన్‌వాడీ టీచర్లు, కార్యకర్తలు 9వ రోజు సమ్మెలో పాల్గొన్నారు. అంగన్‌వాడీ కార్యకర్తలు ఆయాలు చేపడుతున్న ధర్నా కార్య క్రమానికి ఏఐటీయూసీ, సీఐటీయూ జిల్లా నాయకులు కాసా రాంబాబు, ఎస్.ఆంజనేయులు నాయక్‌లు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం జరిపిన చర్చలు విఫలమైనవని, ప్రధానమైన అంశాలు చర్చకు రానివ్వకుండా ఉత్తుత్తి అంశాలపై చర్చ జరిపి సమ్మెను విరమించుకోండి అని చెప్పి విజ్ఞప్తి చేయటం ఈ సమస్యకు పరిష్కారం కాదని అన్నారు. కనీస వేతనం రూ.26 వేలు, గ్రాడ్యుటీ రూ.5 లక్షలు ప్రధానంగా ఇవ్వాలని ఏఐటీయూసీగా డిమాండ్ చేశారు. ఎన్ని ఇబ్బందులు వచ్చినా రాజకీయ వేధింపులు కలెక్టర్ల తోటి సచివాలయం సిబ్బందిచే తమ విధులు చేయించే విధంగా వారిని పురిగొల్పుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా ఆలోచించి 12వ తేదీ నుంచి జరుగుతున్న అంగన్‌వాడీల సమ్మె వారిని చర్చలకు పిలిచి వారి డిమాండ్లను అంగీకరించి సహకరించాలని కోరారు. సమ్మెకు మద్దతుగా రాష్ట్ర సహాయ కార్యదర్శి జె.హెల్డా ఫ్లోరెన్స్, శోభ రాణి, విజయ్ కుమారి, విజయలక్ష్మి, సీఐటీయూ జిల్లా కార్యదర్శి డి.శివకుమారి, ఎస్కె సిలార్, నాయకులు మెటల్దా నిర్మల, మాధవి, ఇందిరా భాగ్యలక్ష్మి, ఆదిలక్ష్మి, కవిత, ఏఐటీయూసీ కార్యదర్శులు ఉప్పలపాటి రంగయ్య, వైదన వెంకట్, జమ్ముల వెంకటేశులు, దాసరి వరహాలు, ఎస్‌కే చిన్నాసైదా తదితరులు పాల్గొన్నారు.

'ఆడుదాం ఆంధ్రా' క్రీడా పోటీలను పకడ్బందీగా నిర్వహించేందుకు చర్యలు

కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: జిల్లాలో ఈ నెల 26 నుండి ఫిబ్రవరి 10వ తేది వరకు 47 రోజులు పాటు నిర్వహించే 'ఆడుదాం ఆంధ్ర' క్రీడా పోటీలను పకడ్బందీగా నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఎం. వేణుగోపాల్ రెడ్డి తెలిపారు. బుధవారం తాడేపల్లిలోని ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయం నుండి ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి 'ఆడుదాం ఆంధ్ర' క్రీడా పోటీల నిర్వహణపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్సు ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో గుంటూరు కలక్టరేట్ లోని వీసి సమావేశ మందిరం నుండి కలెక్టర్ వేణుగోపాల్ రెడ్డి, సంయుక్త కలెక్టర్ రాజకుమారి , మేయర్ మనోహర్ నాయుడు, కమీషనర్ కీర్తి చేకూరి, ఎమ్మెల్యేలు ముస్తఫా, గిరిధర్ తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం కలెక్టర్ మీడియా వారితో మాట్లాడుతూ జిల్లాలో 567 గ్రామ, వార్డు సచివాలయాలు, 18 మండలాలు, 7 నియోజకవర్గాలు, జిల్లా స్థాయిలో పోటీలు నిర్వహిస్తారని, జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ, క్రీడలు నిర్వహించుటకు జిల్లా వ్యాప్తముగా 244 క్రీడా ప్రాంగణాలను, 312 పీఈటీలు, పీడీలను ఎంపిక చేయటం జరిగిందన్నారు. 1,24,972 మంది రిజిస్ట్రేషన్ చేసుకోవడం జరిగిందన్నారు. కార్యక్రమంలో జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ అధికారి వెంకటేశ్వర్లు, సాంఘీక సంక్షేమ శాఖ డీడీ మధుసూధన రావు, జిల్లా గిరిజన సంక్షేమ శాఖాధికారి ప్రభాకర రెడ్డి తదితర అధికారులు పాల్గొన్నారు.

బిక్షాటన ద్వారా అంగన్‌వాడీలు నిరసన

విశాలాంధ్ర-పొన్నూరు : రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న అంగన్‌వాడీ నిరవధిక సమ్మెలో భాగంగా తొమ్మిదవ రోజు జరిగిన సమ్మె భిక్షాటన చేయడం ద్వారా నిరసనను తెలిపారు. కార్యక్రమంలో భాగంగా సీఐటీయూ యూనియన్ నాయకులు నిమ్మకూరు రమేష్ బాబు మాట్లాడుతూ అంగన్‌వాడీలు బిక్షాటన చేసి మన గౌరవ నీయులైన ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి తమ న్యాయబద్ధమైన డిమాండ్లను తక్షణమే పరిశీలించాలని కోరారు. ప్రతిపక్ష నాయకుడిగా ఉన్న జగన్‌మోహన్ రెడ్డి తాను అధికారంలోకి వస్తే తెలంగాణ కంటే అదనంగా వెయ్యి రూపాయలు ఇస్తానని వాగ్దానం చేశాడన్నారు. ఆనాడు ఇచ్చిన మాటని నిలుపుకోమని సీఐటీయూ యూనియన్ ద్వారా అడుగుతున్నామన్నారు. అంగన్‌వాడీ డిమాండ్లు అమలు చేయకపోతే రాబోయే రోజుల్లో జగన్‌మోహన్ రెడ్డి మూల్యం చేయాల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు. జగన్‌మోహన్ రెడ్డి తన మొండి వైఖరిని మార్చుకోవాలని తక్షణమే సీఐటీయూ యూనియన్ నాయకుల్ని చర్చలకు పిలిచి సమస్యను పరిష్కరించ వలసిందిగా సీఐటీయూ అంగన్‌వాడీ యూనియన్ నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు సుకన్య, పద్మజ, శిరీష తదితరులు పాల్గొన్నారు.

27 నుంచి మున్సిపల్ కార్మికుల సమ్మెను జయప్రదం చేయండి

కోట మాల్యాద్రి

విశాలాంధ్ర-గుంటూరు : మున్సిపల్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఈ నెల 27వ తేది నుంచి జరిగే సమ్మెను జయప్రదం చేయాలని ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నగర ప్రధాన కార్యదర్శి కోట మాల్యాద్రి పిలుపునిచ్చారు. సమ్మెను జయప్రదానికి తీసుకోవాల్సిన చర్యలపై స్థానిక అశోక్ నగర్ డివిజన్‌లో మున్సిపల్ కార్మికులతో మాల్యాద్రి సమావేశమయ్యారు. సమ్మెకు సిద్ధం కావాలని సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపల్ రంగంలో పనిచేస్తున్న ఔట్‌సోర్సింగ్ కార్మికులను రాష్ట్ర ప్రభుత్వం పర్మినెంట్ చేయాలని, అంతవరకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, ఇంజనీరింగ్ కార్మికులకు సంబంధించి జీవో నెంబర్ 30 సవరించి స్కిల్డ్, అన్ స్కిల్డ్, సెమీ స్కిల్డ్ వేతనాలు పెంచాలని, డ్రైవర్లకు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వర్కర్లకి ఇంజనీరింగ్ విభాగంలో పనిచేసే పార్క్ వర్కర్లు, స్కూల్ స్వీపర్లు తదితరులకు హెల్త్ అలవెన్స్ రూ.6 వేలు ఇవ్వాలని, కనీస వేతనాలు రూ.26 వేలు చెల్లించాలని, కరోనా విపత్తులో పనిచేసి మరణించిన కార్మికుల కుటుంబాలకు రూ.50 లక్షలు చెల్లించాలని, పర్మినెంట్ కార్మికులకు పెండింగ్‌లో ఉన్న సరెండర్ లీవుల ఎన్‌కాష్‌మెంట్ సత్వరం విడుదల చేయాలని, జీపీఎఫ్ ఖాతాలు తెరవాలని, టైం స్కేల్ వర్కర్లను రెగ్యులరైజ్ చేయాలని, అండర్ గ్రౌండ్ డ్రైనేజ్‌లో పనిచేస్తూ మరణించిన వర్కర్లకు సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం రూ.30 లక్షలు ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని, క్లాప్ డ్రైవర్లకు కనీస వేతనం రూ.18,500, సాంఘిక భద్రత కల్పించాలని, ఇంజనీరింగ్ విభాగంలో పనిచేస్తున్న ఔట్‌సోర్సింగ్ సిబ్బందికి సంక్షేమ పథకాలు యధావిధిగా కొనసాగించాలని డిమాండ్ చేశారు.

ఆటో డ్రైవర్‌కు ఆర్థిక సాయం

విశాలాంధ్ర-గుంటూరు : ది గుంటూరు నగర ఆటో డ్రైవర్స్ అండ్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) ఆటో స్టాండ్ సభ్యులు ఆర్.కోటేశ్వరరావు అనా రోగ్య కారణంగా చేయి పడిపోవడంతో జీజీహెచ్ ఆటో స్టాండ్ డ్రైవర్స్ అందరూ కలిసి కొంత ఆర్థిక సహాయాన్ని కోటేశ్వరరావుకు బుధవారం అందజేశారు. నాలుగు నెలలకు సరిపడ సరుకులు (రూ.7500), అదేవిధంగా నగదు రూ.6500లను డ్రైవర్ కోటేశ్వరరావుకు అందించారు. యూనియన్ నగర కార్యదర్శి మంగా శ్రీనివాసరావు హాస్పిటల్ వైద్యులతో మాట్లాడి ఆసుపత్రి చికిత్సకు అయ్యే బిల్లులో కొంతమొత్తాన్ని తగ్గించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నగర కార్యదర్శి మంగా శ్రీనివాసరావు, అధ్యక్షులు కూరాకుల రాంప్రసాద్, కమిటీ సభ్యులు నందూరి రోశయ్య, వై.శివ, టి.రాము, టి.సతీష్, నాగ రమేష్, భాస్కర్, బత్తుల శ్రీను, శివకోటి, సాంబశివరావు, అంజి, ఏసుపాదం, బాబు, హనుమంతు, కిరణ్ పాల్గొన్నారు.

42 మంది విద్యార్థులకు విదేశీ విద్యా దీవెన

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: జగనన్న విదేశీ విద్యా దీవెన క్రింద జిల్లాకు చెందిన 42 మంది విద్యార్థులకు రూ.3 కోట్ల 67 లక్షల 78 వేల 275 రూపాయలు, జగనన్న సివిల్ సర్వీసెస్ ప్రోత్సాహకం క్రింద 4 గురు విద్యార్థులకు 4 లక్షల రూపాయలు ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి నేడు బటన్ నొక్కి నేరుగా వారి బ్యాంకు ఖాతాలకు జమ చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ వేణుగోపాల్ రెడ్డి తెలిపారు. బుధవారం తాడేపల్లిలోని ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయం నుండి ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి విదేశాల్లో ఉన్నత విద్య అభ్యసిస్తున్న అర్హులైన 390 మంది విద్యార్థులకు వర్చువల్‌గా బటన్ నొక్కి వారి ఖాతాల్లో జమ చేసిన కార్యక్రమంలో గుంటూరు కలక్టరేట్‌లోని వీసి సమావేశ మందిరం నుండి కలెక్టర్ వేణుగోపాల్ రెడ్డి, సంయుక్త కలెక్టర్ రాజకుమారి, మేయర్ కావటి శివనాగ మనోహర్ నాయుడు, శాసన సభ్యులు మహమ్మద్ ముస్తఫా తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమంలో సాంఘీక సంక్షేమ శాఖ డీడీ మధుసూధన రావు, జిల్లా గిరిజన సంక్షేమ శాఖాధికారి ప్రభాకర రెడ్డి పాల్గొన్నారు.

నష్టపోయిన రైతులకు ప్రభుత్వం అన్నివేళలా అండగా ఉంటుంది

విశాలాంధ్ర-శావల్యాపురం : మిచౌంగ్ తుఫాను ప్రభావంతో నష్టపోయిన రైతులకు జగన్ మోహన్‌రెడ్డి రెడ్డి ప్రభుత్వం అన్నివేళలా అండగా ఉంటుందని ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు అన్నారు. మండలంలోని వేల్పూరు గ్రామంలో మిచౌంగ్ తుఫాన్ వల్ల నష్టపోయిన రైతులకు సబ్సిడీపై విత్తనాలను బుధవారం ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు రైతులకు పంపిణీ చేశారు. ఎమ్మెల్యే బొల్లా మాట్లాడుతూ వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నష్టపోయిన శనగ రైతులకు రాష్ట్ర ప్రభుత్వం 80 శాతం రాయితీపై విత్తనాలు పంపిణీ చేస్తున్నామని తెలిపారు. 20 కేజీల శనగల సంచి రాయితీ పోను రూ.324లకే అందజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ముండ్లమూరి సుహాసిని అనిల్ కుమార్, ఈపూరు మార్కెట్ యార్డ్ చైర్మన్ చుండూరి వెంకటేశ్వర్లు, ఉప సర్పంచ్ బీర్నీడి రత్నకుమారి, ఏడీఏ బోయపాటి రవిబాబు, ఏవో ప్రవీణ్ కుమార్, సొసైటి సీఈఓ జాలాది నాగప్రసాదు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ, విశ్రాంత ఉద్యోగులకు సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్స్‌లో ప్రాధాన్యత ఇవ్వాలి

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : ప్రభుత్వ ఉద్యోగులు, విశ్రాంత ఉద్యోగులకు సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్స్‌లో ప్రాధాన్యత ఇవ్వాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం (ఏపీజీఈఎ)గుంటూరు జిల్లా అధ్యక్షులు సయ్యద్ చాంద్‌బాషా జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ కిరణ్ కుమార్‌కు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు బుధవారం సూపరింటెండెంట్ ఛాంబర్‌లో సూపరింటెండెంట్ డాక్టర్ కిరణ్ కుమార్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా అధ్యక్షులు సయ్యద్ చాంద్‌బాషా మాట్లాడుతూ ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగులకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న మెడికల్ రీయంబర్స్‌మెంట్ బిల్లులు తక్షణమే విడుదల చేయాలని కోరారు. అలాగే ఉద్యోగులకు ప్రత్యేక వార్డు కేటాయించాలని పేర్కొన్నారు. స్పందించిన డాక్టర్ కిరణ్ కుమార్ ఉద్యోగులకు సంబంధించిన మెడికల్ రియంబర్స్‌మెంట్ కోసం ప్రత్యేక డ్రైవ్ ద్వారా అన్ని క్లైములు పూర్తిగా క్లియర్ చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా కార్యదర్శి కెవిఎస్ శివారెడ్డి, నగరశాఖ అధ్యక్షులు వై.నాగేశ్వరరావు, నగరశాఖ సంయుక్త కార్యదర్శి నాగభూషణం, కనకారావు, మహిళా విభాగం అధ్యక్షురాలు ఎల్.పద్మావతి, లలిత కుమారి, అనిత, నర్సింగ్ సంఘం నాయకులు హేమలత, షబానా సుల్తానా, ఓపిఎస్ సాధన సమితి కో-ఆర్డినేటర్ నాగరాజు తదితరులు ఉన్నారు.

అంగన్‌వాడీ వర్కర్స్ సమస్యలను వెంటనే పరిష్కరించాలి

విశాలాంధ్ర-పిడుగురాళ్ల : పిడుగురాళ్ల పట్టణంలోని ఆర్ అండ్‌బి బంగ్లా ఎదురు దీక్ష చేస్తున్న అంగన్‌వాడీ వర్కర్స్‌కు పిడుగురాళ్ల బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మద్దతు తెలియచేయడం జరిగింది. నాయకులు మాట్లాడుతూ అంగన్‌వాడీ వర్కర్స్ న్యాయపరమైన డిమాండ్లను పరిష్కరించాలని, పనికి సమానమైన వేతనాన్ని అమలు చేయాలని, సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారం గ్రాడ్యుటీని అమలుపరచాలని విజ్ఞప్తిచేసారు. అంగన్‌వాడీ కేంద్రాలకు అద్దెను అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వెంటనే చర్చలు జరిపి వారి డిమాండ్లను పరిష్కరించాలని అన్నారు. అంగన్‌వాడీల పోరాటానికి బీసీ సంక్షేమ సంఘం మద్దతు ఉంటుందని, వారి డిమాండ్ల పరిష్కారం కోసం పోరాడుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం పిడుగురాళ్ల పట్టణ అధ్యక్షులు యడవల్లి ఏడుకొండలు, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి బాదుగున్నల శ్రీనివాసరావు, కంభంపాటి రాము, గురజాల నియోజకవర్గ అధ్యక్షులు కొక్కెర కొండలు, దూదేకుల ఖాసీం సైదా, యారాగాని వెంకట్ లడ్డు, దూదేకుల సలీం, కర్పూరపు కోటేశ్వరరావు, సురేష్, తుమ్మల కొండ, యలగాల శాసగిరి, యలగాల రామారావు, రూపేంద్ర తదితరులు పాల్గొన్నారు

తాడేపల్లికి చేరుకున్న ఇప్టా పాదయాత్ర

విశాలాంధ్ర-తాడేపల్లి : స్వాతంత్ర్య పోరాటంలో స్వాతంత్ర్యం మా జన్మహక్కు అని పోరాడిన కళా సంస్థ ఇప్టా అని ఆ సంస్థ జాతీయ కార్యదర్శి గని అన్నారు. అఖిలభారత ప్రజానాట్య మండలి జాతీయ స్థాయి పాదయాత్ర బుధవారం మధ్యాహ్నం తాడేపల్లికి చేరింది. పాదయాత్రకు సీపీఐ తాడేపల్లి పట్టణ సహాయ కార్యదర్శి తుడిమెల్ల వెంకటయ్య, సీనియర్ నాయకులు మునగాల రామారావు ఘన స్వాగతం పలికారు. నులకపేటలో అంగన్‌వాడీలు చేస్తున్న సమ్మెకు ఇప్టా జాతీయ కార్యదర్శి గని, రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు చంద్ర నాయక్, పెంచలయ్య, ప్రజానాట్య మండలి కళాకారులు సంపూర్ణ మద్దతు తెలిపారు. గని మాట్లాడుతూ కళ ప్రజల కోసం అనే నినాదాన్ని ఆచరణలో పెట్టి దేశంలో సంస్కృతి, సాంప్రదాయాలకు, లౌకికతత్వాలకు జీవం పోసిందన్నారు. భారతదేశ కళా రంగానికి స్ఫూర్తిని, చైతన్యాన్ని కలిగించి కళాకారులను సంఘటిత శక్తిగా ముందుకు నడిపించిన శక్తి, సమరశీల ఉద్యమాల రథసారథి ఇప్టా అని కొనియాడారు. రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు చంద్ర నాయక్, పెంచలయ్య మాట్లాడుతూ మానవత్వం కనుమరుగైపోతున్న తరుణంలో 'శాంతి, ప్రేమ, కరుణ, దయ, సమానత్వం, సౌభ్రాతృత్వం, సమన్యాయం' అంశాలను ప్రధానంగా తీసుకుని పాదయాత్ర చేపట్టడం జరిగిందని అన్నారు. అంతరించిపోతున్న మానవతా విలువలను కాపాడుకోవడం కోసం కళారూపాల ద్వారా ప్రజలలో చైతన్యం తీసుకువచ్చే బాధ్యతను గుర్తించి ముందుకు సాగుతుందని అన్నారు. అనంతరం పాదయాత్ర నులకపేట, ఉండవల్లి సెంటర్, ప్రకాశం బ్యారేజీ మీదగా, భవానిపురం చేరుకుంది. తొలుత ప్రజానాట్యమండలి రాష్ట్ర అధ్యక్షులు చంద్రనాయక్ అభ్యుదయ గేయాలు ఆలపించారు. పాదయాత్రలో ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి కార్యనిర్వాహక కార్యదర్శి ఆర్.రామకృష్ణ, కోశాధికారి ఆర్.పిచ్చయ్య, రాష్ట్ర ఆఫీసు బేరర్స్ ఎస్‌కే నజీర్, ఎ.శివయ్య, మహంత లక్ష్మణరావు, ఆరేటి రామారావు, సీతారాం, ప్రసాద్, పోతురాజు, నాగేశ్వరరావు, దప్పు సూరి, నాగభూషణం, అనంతలక్ష్మి, స్వర్ణ సులోచన, సీపీఐ నాయకులు తుడిమెల్ల వెంకటయ్య, మునగాల రామారావు, మానికొండ దాంగే, సీపీఎం నాయకులు దొంతి రెడ్డి వెంకటరెడ్డి, దొంతి రెడ్డి శ్రీనివాస్ కుమారి, బూరగ వెంకటేశ్వర్లు, సీఐటీయూ నాయకులు వేముల దుర్గారావు పాల్గొన్నారు.

విశాలాంధ్ర గుంటూరు జిల్లా

విజ్ఞాన్స్ యూనివర్సిటీతో టీఎస్ఎస్‌సీ అవగాహన ఒప్పందం

విశాలాంధ్ర- గుంటూరు : విజ్ఞాన్స్ యూని ఓవర్సిటీతో న్యూ ఢిల్లీలోని టీఎస్ఎస్‌సీ (టెలికాం సెక్టార్ స్కిల్ కౌన్సిల్) అవగాహన ఒప్పం దం కుదుర్చుకుందని బుధవారం యూనివర్సిటీ వైస్ చాన్స్‌లర్ ప్రొఫెసర్ పి.నాగభూషణ్ తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో టెలికాం సెక్టార్ స్కిల్ కౌన్సిల్ సీఈవో అరవింద్ బాలితో వర్సిటీ వైస్ చాన్స్‌లర్ ప్రొఫెసర్ పి.నాగభూషణ్ అవగాహన ఒప్పందానికి సంబంధించిన పత్రాలను మార్చుకున్నారు. యూనివర్సిటీలోని ఆఫీస్ ఆఫ్ డీన్ ప్రమోషన్స్ కొలాబరేషన్స్ అండ్ ఫ్యాకల్టీ అఫైర్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో అవగాహన ఒప్పందం అనంతరం వివిధ విభాగాల డీన్లు, అధిపతులతో టీఎస్ఎస్‌సీ సీఈవో అరవింద్ బాలి ఇంటరాక్టివ్ సెషన్‌ను నిర్వహించారు. అంతేకాకుండా ఇండస్ట్రీ 4.0, వెబ్ 3.0, 5జీ నెట్‌వర్క్, ఐవోటీ, డ్రోన్స్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అండ్ మెషిన్ లెర్నింగ్ వంటి కొత్త టెక్నాలజీల్లో యువతకు నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలను నిర్వహించి డిజిటల్ ఇండియాగా మార్చబోతున్నట్లు తెలిపారు. టెలికాం రంగం, డిజిటల్ టెక్నాలజీలో ప్రత్యేక శిక్షణ ద్వారా పరిశ్రమలకు అవసరమైన టెక్నాలజీలను విద్యార్థులకు అందించడం ద్వారా ఇండస్ట్రీ డిమాండ్‌ను తగ్గించవచ్చునన్నారు. కార్యక్రమంలో వర్సిటీలోని ఆయా విభాగాల డీన్లు, అధిపతులు పాల్గొన్నారు.

వైసీపీ పట్టణ అధ్యక్షుడిగా మునగాల మల్లేశ్వరరావు

విశాలాంధ్ర-మంగళగిరి : ఆళ్ల రామకృష్ణారెడ్డి(ఆర్కే) ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయటం, అదే రోజు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మంగళగిరి నియోజక వర్గ సమన్వయకర్త (ఇంచార్జ్)గా గంజి చిరంజీవిని నియమించిన విషయం విధితమే. అప్పటి నుంచి మంగళగిరిలో జరిగే రాజకీయ పరిణామాలు ఆసక్తి కరంగా మారుతున్నాయి. చిరంజీవి తన మార్క్ రాజకీయం మొదలు పెట్టారు. గతంలో వైసీపీ మంగళగిరి పట్టణ అధ్యక్షుడిగా పనిచేసిన మునగాల మల్లేశ్వరరావును తిరిగి అదే పదవిలో నియమిస్తూ ఆదేశాలు జారీ చేశారు. ఈ నియామక పత్రాన్ని బుధవారం చిరంజీవి చేతుల మీదుగా ఆయన నివాసంలో మల్లేశ్వరరావుకు అందజేశారు. ఇందుకు ధన్యవాదాలు తెలుపుతూ, చిరంజీవి ఇంచార్జ్‌గా నియమితులైన సందర్భంగా హర్షం వ్యక్తం చేస్తూ మునగాల మల్లేశ్వరరావు మార్కెట్ యార్డు ఛైర్‌పర్సన్ మునగాల భాగ్యలక్ష్మి దంపతులు చిరంజీవికి పూల బొకే అందజేసి శాలువాతో సత్కరించారు. మల్లేశ్వరరావు మాట్లాడుతూ వైసీపీ మంగళగిరి పట్టణ అధ్యక్షుడిగా తనకు తిరిగి అవకాశం ఇచ్చినందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి, ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావుకు, వైసీపీ ఇన్‌చార్జ్ గంజి చిరంజీవిలకు ధన్యవాదాలు తెలియజేశారు. గంజి చిరంజీవిని మంగళగిరి ఎమ్మెల్యేగా మంచి మెజార్టీతో గెలిపించుకుంటామని అన్నారు. ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి మంగళగిరిని చక్కగా అభివృద్ధి చేశారని తెలిపారు. కొన్ని కారణాల వలన ఆయన తప్పుకోవాల్సి వచ్చిందని అన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీకి చెందిన పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎస్సై వినోద్‌కుమార్‌కు సీఐగా పదోన్నతి

విశాలాంధ్ర-తాడేపల్లి : తాడేపల్లి పోలీస్ స్టేషన్‌లో ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న డి.వినోద్ కుమార్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా పదోన్నతి పొందారు. 2010 సబ్ ఇన్‌స్పెక్టర్ బ్యాచ్‌కి చెందిన వినోద్ కుమార్ పెద్దకాకానిలో ట్రైనింగ్ ఎస్సైగా, మంగళగిరి టౌన్, చేబ్రోలు, తాడేపల్లి, వట్టిచెరుకూరులో ఎస్సైగా విధులు నిర్వహించి ప్రస్తుతం తాడేపల్లి పోలీస్ స్టేషన్‌లో ఎస్సైగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ఇప్పటివరకు సబ్ ఇన్‌స్పెక్టర్‌గా పనిచేసినటువంటి వినోద్ కుమార్ త్వరలో సీఐగా బాధ్యతలు చేపట్టబోతున్నారు. వినోద్ కుమార్‌కు పలువురు పోలీస్ సిబ్బంది, జర్నలిస్టులు అభినందనలు తెలిపారు.

కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలకు ఉచిత శిక్షణ

విశాలాంధ్ర-గుంటూరు : స్టాఫ్ సెలక్షన్ కమీషన్ ఆధ్వర్యంలో జీడీ, సీఆర్‌పీఎఫ్ తదితర విభాగాల్లో కానిస్టేబుల్ ఉద్యోగాల భర్తీకి అవసరమైన శిక్షణను రామ్‌కీ ఫౌండేషన్, రీ సస్టెయినబిలిటీ లిమిటెడ్, గ్రీన్‌స్పేస్ హౌసింగ్ అండ్ ఇంజినీర్స్ ప్రైవేట్ లిమిటెడ్, పరవస్తు క్రియేటివ్ ఫౌండేషన్‌లు ఉచితంగా అందిస్తుందని రామ్‌కీ ఫౌండేషన్ ప్రెసిడెంట్ ఎంవీ రామిరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ప్రస్తుతం హైదరాబాదులో 250 మంది, గుంటూరులో 250 మంది శిక్షణ పొందుతున్నారన్నారు. సాయుధ బలగాల నియామకంలో భాగంగా కేంద్ర ప్రభుత్వం 26 వేలకుపైగా కానిస్టేబుళ్ల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేసిందని, పదో తరగతి ఉత్తీర్ణులైన 18 నుంచి 23 ఏళ్లలోపు గల ఓసీ అభ్యర్థులు, 26 ఏళ్లలోపు ఓబీసీ, 28 ఏళ్లలోపు ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులు శిక్షణ పొందేందుకు అర్హులని తెలిపారు. మొదటి విడత అర్హత పరీక్షకు హాజరు కాలేకపోయిన ఆంధ్రప్రదేశ్ అభ్యర్థుల సౌకర్యార్థం ఈ నెల 23న తుళ్లూరు మండలంలోని పెదపరిమి గ్రామంలో గల రామ్‌కీ ఫౌండేషన్ నైపుణ్య శిక్షణ కేంద్రంలో మరోసారి అర్హత పరీక్ష నిర్వహించ నున్నట్లు చెప్పారు. అర్హత పరీక్ష ఫలితాలను 24న, ఎన్నికైన అభ్యర్థుల జాబితాను 25న ప్రకటించ నున్నట్లు వెల్లడించారు. ఎన్నికైన అభ్యర్థులు 26వ తేదీ నుంచి శిక్షణకు హాజరు కావాల్సి ఉంటుందన్నారు. శిక్షణతోపాటు వసతి, భోజనం, స్టడీ మెటీరియల్ ఉచితంగా ఇస్తారని అన్నారు. పూర్తి సమాచారం కోసం https://forms.gle/YPfsxZaBR5me4ZUW9 లింకులో శోధించవచ్చని చెప్పారు. వివరాలకు 7337585959, 9000797789 నంబర్లలో సంప్రదించవచ్చని అన్నారు.

రాష్ట్ర రాజకీయాల్లో జనసేన ప్రస్థానం చరిత్రాత్మకం

విశాలాంధ్ర-గుంటూరు : ఉన్నతమైన ఆశయాలు, పవన్ కల్యాణ్ భావజాలమే పునాదిగా జనసేన పార్టీ ఆవిర్భవించిందని, రాష్ట్ర రాజకీయాల్లోనే జనసేన ప్రస్థానం చారిత్రాత్మకమైనదని జనసేన పార్టీ జిల్లా, నగర అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు, నేరేళ్ళ సురేష్ అన్నారు. జనసేన 40వ డివిజన్ అధ్యక్షుడు విన్నకోట మల్లికార్జునరావు ఆధ్వర్యంలో పెదపలకలూరులో జరిగిన జనసేన పార్టీ బలోపేత సభకు వారు ముఖ్యఅతిధులుగా హాజరయ్యారు. రాష్ట్ర కార్యదర్శి నాయబ్ కమల్ మాట్లాడుతూ ముస్లిం మైనారిటీలు, దళితులను జగన్ నమ్మించి వంచించారని ధ్వజమెత్తారు.

బంగారు నగల వేలం ప్రకటన

ఈ ప్రకటన ద్వారా తెలయజేయునది ఏమనగా ది.23-12-2023 శనివారం మ॥ 3 గం॥లకు మంగళగిరి బ్రాంచి నందు 577.00గ్రాములు కుదవ పెట్టిన పాతబంగారు నగలు మా మంగళగిరి బ్రాంచ్ ఆఫీస్ నందు వేలం వేయబడుచున్నవి. వేలం వేయబడుచున్న నగలు వినియోగదారుల సమయం దాటిపోయినందున, వారందరికి మా వేలం పాట ప్రకటనలు రిజిస్టర్ పోస్టు ద్వారా పంపడం జరిగినది. వేలం పాటలో పాల్గొనే వ్యక్తి తమ అడ్రస్ ప్రూఫ్ & ఐ.డి.ప్రూఫ్ వెంటతీసుకుని రావలెను. సెక్యూరిటి డిపాజిట్ మరియు టోకెన్ ఇవ్వడం అనేది కంపెనీ నిర్ణయంపై ఆధారపడి వుంటుంది. నిబంధనల కొరకు దయచేసి మా ఆఫీసు నందు సంప్రదించగలరు.

అరుణా ఫైనాన్స్ లిమిటెడ్

డోర్ నెం. 07-547, గుంటూరు రోడ్డు, మంగళగిరి-522503, గుంటూరు జిల్లా.

సెల్: 88851 22355

CHANGE OF NAME

I, **ABDUL KALEEM** (Old Name), S/o.(Late) **SHAIK JANI**, R/o. D.No.18-18-49, Mufty Street, Bara Imam Panja, Guntur, Guntur District - 522003, Andhra Pradesh, have changed my name to **SHAIK ABDUL KALEEM**. Hereafter my name is known as **SHAIK ABDUL KALEEM**.

విశాలాంధ్ర పల్నాడు జిల్లా

అదనపు బాధ్యతలు తీసుకోనట్టే..?

విశాలాంధ్ర-కారంపూడి: అంగన్‌వాడీలు తమ సమస్యల పరిష్కారం కోరుతు సమ్మెకు వెళ్లడంతో ప్రభుత్వం తన పంతాన్ని నెగ్గించుకునేందుకు అంగన్ వాడీ కేంద్రాలను తెరవాలనే ఉద్దేశ్యంతో సచివాలయ సిబ్బంది, డ్వాక్రా విఓఎలకు అదనపు బాధ్యతలను అప్పగించింది. అంగన్‌వాడీలు సమ్మెకు వెళ్లి 9 రోజులు గడుస్తుంది. ఈ తొమ్మిది రోజులుగా ఒక్క కేంద్రం కూడా తెరవలేదు. పట్టణంలో ఉన్న అన్ని కేంద్రాలను బుధవారం పరిశీలించగా ఏ ఉద్యోగి కూడా తనకు ప్రభుత్వం కేటాయించిన అదనపు బాధ్యతను నెరవేర్చేందుకు సిద్దంగా లేరని స్పష్టమయినది. అంగన్‌వాడీల సమ్మెకు పూర్తిమద్దతు ఉన్నట్లుగా తెలుస్తున్నది. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి అంగన్‌వాడీల డిమాండ్లను తక్షణమే పరిష్కరించాలని కోరుతున్నారు.

పేదలకు నిత్యావసర సరుకులు అందజేత

విశాలాంధ్ర-మంగళగిరి : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం గుంటూరు జిల్లా అధ్యక్షులు పారేపల్లి మహేష్ ఆధ్వర్యంలో రేవేంద్రపాడు గ్రామంలోని మేడ రాధా, సముద్రం తల్లి కూతుళ్ళకి ప్రతినెల నిత్యావసర సరుకులు ఇస్తానన్న మాట ప్రకారం ఎప్పటిలాగే ఈ నెల కూడా నిత్యావసర సరుకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం గుంటూరు జిల్లా కోఆర్డినేటర్ కాగితాల స్వాతి, నియోజకవర్గ అధ్యక్షులు వుడతా శ్రీనివాసరావు, జాయింట్ సెక్రటరీ తిరువీధుల కిరణ్, యువజన అధ్యక్షులు ఆలా శివాజీ, పట్టణ అధ్యక్షులు మంద్రు సత్యనారాయణ, గొడ్డెలగల జయలక్ష్మి, నియోజకవర్గ అధ్యక్షురాలు మధు నాగ దుర్గ, దానబోయిన సునీత, గుంటూరు పట్టణ అధ్యక్షులు కొమ్మకుల విజయ భాస్కర్, మధు, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

విప్లవోద్యమం సానుభూతిపరుడు

హేతువాది గుల్జార్ అకాల మృతి ప్రజాసంఘాలు నివాళి

విశాలాంధ్ర - విను కొండ : వినుకొండ పట్టణం పెద్ద మసీద్ సమీపంలో తన ఇంటి వద్ద బుధవారం అనారోగ్యంతో కామ్రేడ్ గుల్జార్ మృతి చెందాడు. సుదీర్ఘకాలం నుండి అనారోగ్యంతో బాధపడుతు మృతి చెందటం అత్యంత విషాదకరం. తన యవ్వన దశ నుండి వేతువాదిగా, విప్లవ సానుభూతి పరుడుగా ప్రజా ఉద్యమాలకు వినుకొండ ప్రాంతంలో బలమైన గొంతుగా ఉన్న కామ్రేడ్ గుల్జార్ మరణించడం ప్రజా ఉద్యమాలకు తీరని లోటు అని నేతలు అన్నారు. కామ్రేడ్ గుల్జార్ మృతదేహాన్ని సందర్శించి ఆయనకు నివాళులర్పించడం జరిగింది. పౌర హక్కుల సంఘం రాష్ట్ర కార్యదర్శి చిలుక చంద్రశేఖర్, దేశభక్త ప్రజాతంత్ర ఉద్యమం రాష్ట్ర నాయకులు వై వెంకటేశ్వరరావు, అమరుల బంధుమిత్రుల సంఘం రాష్ట్ర అధ్యక్షు రాలు బొప్పూడి అంజమ్మ, స్థానిక ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

ప్రజల కష్టాలు పట్టవా!

విశాలాంధ్ర- గుంటూరు : గుంతలు పడిన రోడ్లతో ప్రజలు ఎదుర్కొంటున్న కష్టాలు స్థానిక శాసనసభ్యుడు ముస్తఫాకు పట్టడం లేదని కాంగ్రెస్ పార్టీ నగర అధ్యక్షులు షేక్ ఉస్మాన్ మండిపడ్డారు. తూర్పు నియోజకవర్గంలోని రోడ్ల దుస్థితిపై ఉస్మాన్ ఆధ్వర్యంలో పొన్నూరు రోడ్డులో పూలు అందించి బుధవారం నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తూర్పు నియోజకవర్గ శాసనసభ్యులుగా ముస్తఫా గెలిచి 10 సంవత్సరాలు కావస్తున్నా నియోజకవర్గంలోని రోడ్ల పరిస్థితిని పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. పొన్నూరు రోడ్డు, కొల్లి శారద మార్కెట్ రోడ్లు మరీ దారుణంగా తయారయ్యాయని, ప్రతి రోజు వాహనదారులు గుంతల్లో పడి గాయాలపాలౌతున్నారని చెప్పారు. వాటర్ ట్యాంక్ వద్ద 14 నెలల క్రితం మంచి నీళ్ళ పైప్ లైన్ పగిలి నీరు రోడ్డుపై ప్రవహిస్తుందని పలుమార్లు అధికారులు, ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్ళిన పట్టించుకోలేదని అన్నారు. ప్రజల కష్టాలు తీర్చలేని ఎమ్మెల్యే ఎందుకని ప్రశ్నించారు. రానున్న ఎన్నికలలో ప్రజలు తమ ఓటు ద్వారా తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బాబు, సయ్యద్ జాని గోల్డ్, అహ్మద్ బాషా, సయ్యద్ జాని బిల్డర్, మల్లెల మోషే, షేక్ రహంతుల్లా, కావూరి పరిసుద్ధరావు, గౌసియ, షేక్ గౌస్, నూరుల్లా, ఇస్మాయిల్, బాబు, భాస్కర్, సుధాకర్, ఆరిఫ్ పాల్గొన్నారు.

కేంద్ర పథకాలు ప్రజలకు చేరువ

విశాలాంధ్ర-దుర్గి : కేంద్ర సంక్షేమ పథకాలు పేద ప్రజలందరికీ చేరువ చేయాలనే సంకల్పమే ప్రభుత్వ లక్ష్యమని బీజేపీ మండల అధ్యక్షుడు వెలిదండి శ్రీనివాసరావు అన్నారు. మండల పరిధిలోని శ్యామరాజుపురం, ధర్మవరం గ్రామాల్లో బుధవారం ఇన్‌చార్జ్ ఎంపీడీఓ జీఎల్ఎన్ గుప్తా ఆధ్వర్యంలో వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమం నిర్వహించారు. కేంద్ర పథకాలను ప్రజలకు అవగాహన కల్పించాలనే సదుద్దేశంతో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సంకల్ప యాత్ర కార్యక్రమం తీసుకురావడం అభినందనీయమన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 17 రకాల సంక్షేమాభివృద్ధి కార్యక్రమాలపై ప్రచార యాత్ర ద్వారా ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో లబ్ధిదారులు పాల్గొని పొందిన లబ్ధిని వివరించారు. అనంతరం బీజేపీ నాయకులు, అధికారులు, లబ్ధిదారులు సంకల్ప యాత్ర ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు జి.లక్ష్మీ వెంకటరెడ్డి, నారె గురుమూర్తి, బీజేపీ నాయకులు గుమ్మడి నాసరయ్య, జక్కా సీతారామయ్య, డాక్టర్ సతీష్, పద్మజా, ఏఈ రాణి, సెక్రటరీ శివకుమార్, టీఏ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

నేడు బుల్లెట్ ర్యాలీ

విశాలాంధ్ర-మంగళగిరి : ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి 51వ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని ఈ నెల 21వ తేదీన మంగళగిరి నియోజకవర్గంలో పలు కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మంగళగిరి నియోజకవర్గ ఇంచార్జ్ గంజి చిరంజీవి బుధవారం ఆయన నివాసంలో మీడియాకు తెలిపారు. ఉదయం 8:30 గంటలకు తన నివాసం వద్ద నుంచి బుల్లెట్ ర్యాలీ ప్రారంభమవుతుందని, మంగళగిరి బస్టాండ్ వద్ద గల దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్సార్ విగ్రహం వద్దకు ఈ ర్యాలీ చేరుకుంటుందని తెలిపారు. అక్కడ 51 కేజీల భారీ కేక్ కటింగ్ అనంతరం 500 మంది పేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. అన్ని గ్రామాల్లోనూ సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు నిర్వహిస్తామని నాయకులు, కార్యకర్తలు భారీగా హాజరై జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

పేదల సమస్యల పరిష్కారానికి పోరాడేది కమ్యూనిస్టు పార్టీ

సీపీఐ పల్నాడు జిల్లా కార్యదర్శి మారుతివరప్రసాద్

విశాలాంధ్ర-కారంపూడి : స్వాతంత్ర్యానంతరం సుదీర్ఘకాలంగా ప్రజల సమస్యలపై నిరంతరం పోరాటాలు చేసి పరిష్కరించేది కమ్యూనిస్టు పార్టీ యేనని సీపీఐ పల్నాడు జిల్లా కార్యదర్శి మారుతి వరప్రసాద్ అన్నారు. బుధవారం పట్టణంలో జరిగిన మండల కమిటీ సమావేశంలో పాల్గొని ఆయన మాట్లాడుతూ డిసెంబర్ 26 తేదీన పార్టీ 99వ వ్యవస్థాపక దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని అన్ని శాఖలలో అరుణ పతాకాలు ఆవిష్కరించి పార్టీ సాధించిన విజయాలు వివరించాలని ఆయన తెలిపారు. భారతదేశ స్వాతంత్ర్య ఉద్యమంలో కీలకపాత్ర నిర్వహించిన సీపీఐ దేశానికి సంపూర్ణ స్వాతంత్ర్యం కావాలని మొట్ట మొదటిసారిగా నినదించి పోరాడిన పార్టీ అని అన్నారు. ప్రాణ త్యాగాలు చేసి అనేక కుట్ర కేసులు, ద్వీపాంతర వాసాలు, జైలు జీవితాలు, నిర్బంధాలు అనుభవించి పోరాడిన పార్టీ సీపీఐ అని అన్నారు. స్వాతంత్ర్యం అనంతరం సాధించిన ఫలాలు పేదలు, కార్మికులు, కష్టజీవులు, బలహీన వర్గాలకు అందించ టంలో ఈనాటి వరకు పరిపాలించిన పాలకులు పూర్తిగా వైఫల్యం చెందారని అన్నారు. డిసెంబర్ 26న వ్యవస్థాపక దినోత్సవాన్ని జిల్లాలోని అన్ని పార్టీ శాఖలలో ఘనంగా నిర్వహించాలని జిల్లాలోని పార్టీ శ్రేణులకు ఆయన పిలుపునిచ్చారు. 2024 పార్టీ సభ్యత్వ పునరుద్ధరణ డిసెంబర్ 31వ తేదీ లోపు చేయాలని ఆయన తెలిపారు. జిల్లాలో అగ్రిగోల్డ్ ఉద్యమం, సామాజిక పెన్షన్ల పెంపుదల కోసం రైతన్నల సమస్యలపై జరుగుతున్న ఉద్యమంలో కార్యకర్తలు ఆయా నియోజకవర్గాల్లో చురుకుగా పాల్గొనాలని ఆయన తెలిపారు. సీపీఐ మాచర్ల నియోజకవర్గ కార్యదర్శి మేకపోతు శ్రీనివాసరెడ్డి, మండల కార్యదర్శి షేక్ సైదా, పట్టణ కార్యదర్శి సూరే హనుమంతరావు, కమిటీ సభ్యులు మహిళా సమాఖ్య నాయకురాలు ఎ.నాగమణి, కమిటీ సభ్యులు కూరాకుల శివయ్య, ఇందూరి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

పేదల సంక్షేమం సీపీఐతోనే సాధ్యం

విశాలాంధ్ర-మాచర్ల : భారత కమ్యూనిస్టు పార్టీ 99వ వ్యవస్థాపక దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలని సీపీఐ పల్నాడు జిల్లా కార్యదర్శి మారుతి వరప్రసాదరావు అన్నారు. స్థానిక సీపీఐ కొమెరా వీరాస్వామి భవన్‌లో బుధవారం జరిగిన పట్టణ కమిటీ సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. వరప్రసాదరావు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల మనుగడ కోసం నిలిచిన ఏకైక పార్టీ సీపీఐ అని అన్నారు. భారత కమ్యూనిస్టు పార్టీ ఆవిర్భవించి నేటికీ 98 సంవత్సరాలు నిండి 99లో అడుగుపెట్టిందన్నారు. ఏరియా సెక్రటరీ మేకపోతుల శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ పాలకులు ఎందరు మారినా పల్నాడు అభివృద్ధికి నోచుకోవడం లేదన్నారు. ఎర్రగొండపాలెం, వినుకొండ, మాచర్ల మూడు నియోజకవర్గాల రైతాంగం సస్యశ్యామలానికి వరికపూడిశెల ప్రాజెక్టును త్వరితగతిన పూర్తి చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న రైతు, కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ సీపీఐ ఆధ్వర్యంలో జరుగుతున్న పోరాటంలో కార్మికులు, ప్రజలు, అభిమానులు భాగ స్వాములు కావాలని ఆయన అన్నారు.

అట్లూరి బ్రహ్మయ్యకు నివాళులర్పించిన సీపీఐ నాయకులు

విశాలాంధ్ర-పెదకాకాని : సీపీఐ సీనియర్ కామ్రేడ్ అట్లూరి బ్రహ్మయ్య(77) మంగళవారం రాత్రి కన్ను మూశారు. తక్కెళ్ళపాడులోని ఆయన గృహంలో ఉంచిన భౌతికకాయాన్ని బుధవారం సీపీఐ నాయకులు సందర్శించి నివాళులర్పించారు. సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ల నాగేశ్వరరావు, జిల్లా కార్యదర్శి జంగాల అజయ్ కుమార్, నగర కార్యదర్శి కోట మాల్యాద్రిలు బ్రహ్మయ్య భౌతికకాయంపై పార్టీ పతాకాన్ని కప్పి, పూలమాలలు వేసి నివాళులర్పించారు. గ్రామ నివాసి అయిన బ్రహ్మయ్య ఆ గ్రామంలో ఎటువంటి వడిదుడుకులు వచ్చిన పార్టీ దృష్టికి తీసుకువచ్చి పరిష్కారం చేసి గ్రామస్తుల మన్నన పొందేవారని నాయకులు గుర్తుచేసుకున్నారు. ముఖ్యంగా రైతాంగ సమస్యలపై పోరాడేవారన్నారు. గుంటూరు సీపీఐ కార్యాలయంలో ఎక్కువ సమయం గడిపే ఆయన ఏవైనా సమస్యలు ఉంటే పార్టీ దృష్టికి తీసుకువచ్చి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ ఉండేవారని అన్నారు. ఆయన మృతి పార్టీకి తీరని లోటని అన్నారు. బ్రహ్మయ్యకు భార్య, ఇరువురు కుమారులు, ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. నివాళులర్పించిన వారిలో సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి పుప్పాల సత్యనారాయణ, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కొల్లి రంగారెడ్డి, ఏఐటీయూసీ నాయకులు జి.సురేష్ బాబు, జిల్లా పార్టీ కార్యాలయ కార్యదర్శి రమణ తదితరులు ఉన్నారు. సీపీఐ సీనియర్ నాయకులు వెలుగోలు సాంబశివరావు ఒక ప్రకటనలో సంతాపం తెలియజేశారు.

2వ రోజు ప్రజానాట్యమండలి పాదయాత్ర

విశాలాంధ్ర-మంగళగిరి : ప్రజానాట్యమండలి పాదయాత్ర 2వ రోజు బుధవారం మంగళగిరిలో ప్రారంభమైంది. ఈ సందర్భంగా మంగళగిరి పాత బస్టాండ్ సెంటర్లో భవన నిర్మాణ కార్మికులతో కలసి ప్రజా గేయాలు ఆలపించారు. భవన నిర్మాణ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని వారు కోరారు. అనంతరం మంగళగిరి గౌతమ బుద్ధ రోడ్డు మీదగా ద్వారకా నగర్ ఎస్ఎల్ఎం చైతన్య స్కూల్లో విద్యార్థులతో మాట్లాడి ప్రజా గేయాలను ఆలపించి విద్యార్థులలో చైతన్యం నింపారు. ఎస్ఎల్ఎం చైతన్య స్కూల్ ప్రిన్సిపాల్ అండ్ కరస్పాండెంట్ బాలకృష్ణ అంబేద్కర్ బొమ్మ వద్ద అంగన్‌వాడీలు చేస్తున్న నిరవధిక సమ్మెకు సంఘీభావం తెలియజేశారు. ఇప్టా జాతీయ కార్యదర్శి గని, రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు చంద్ర నాయక్, పెంచలయ్య, సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి చిన్ని తిరుపతయ్యలు మాట్లాడుతూ జగన్‌మోహన్ రెడ్డి అధికారంలోకి రాకముందు నేను అధికారంలోకి వస్తే అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరిస్తానని చెప్పి నమ్మి ఓట్లు వేయించుకొని తీరా అధికారం వచ్చిన తర్వాత అంగన్‌వాడీలను పట్టించుకోకుండా అనేక ఇబ్బందులకు గురిచేస్తున్నారని అన్నారు. అంబేద్కర్ బొమ్మ వద్ద నుంచి పాదయాత్ర డాన్ బాస్కో స్కూల్, డోలస్‌నగర్, తాడేపల్లి చేరుకుంది. ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి కార్యనిర్వాహక కార్యదర్శి ఆర్.రామకృష్ణ, కోశాధికారి ఆర్.పిచ్చయ్య, రాష్ట్ర ఆఫీసు బేరర్స్ ఎస్కే నజీర్, ఎ.శివయ్య, మహంత లక్ష్మణరావు, ఆరేటి రామారావు, సీతారాం ప్రసాద్, పోతురాజు నాగేశ్వరరావు, దప్పు సూరి, నాగభూషణం, అనంతలక్ష్మి, స్వర్ణ, సులోచన, సీపీఐ నాయకులు జాలాది జాన్ బాబు, అన్నవరపు ప్రభాకర్, హనుమయ్య, గండికోట దుర్గారావు, తుడుమెళ్ళ వెంకటయ్య, డాంగే, మునగాల రామారావు, ఉయ్యాల సత్యనారాయణ, బి.శ్రీనివాసరావు, బి.శంకర్, గోహర్ జానీ, ఎస్ఎల్ఎం చైతన్య పాల్గొన్నారు.

జీజీహెచ్‌లో ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : గుంటూరు ప్రభుత్వ సమగ్ర ఆసుపత్రి(జీజీహెచ్)లో..నాట్కో సెంటర్లో..బయో కెమిస్ట్రీ విభాగంలో అత్యవసర మెడికల్ ఆఫీసర్స్ ఆధ్వర్యంలో బుధవారం సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ కిరణ్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై కేక్ కట్ చేశారు. ఆసుపత్రి అభివృద్ధికి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ఎంతో కృషి చేస్తున్నారని, నాట్కో కేంద్రానికి కూడా ఖరీదైన పరికరాలను అందజేస్తున్నట్లు తెలిపారు. ఈ వేడుకల్లో సివిల్ సర్జన్, ఆర్ఎంఓ డాక్టర్ సతీష్ కుమార్, డాక్టర్ ఝాన్సీ, డాక్టర్ రాధిక, డాక్టర్ వంశీకృష్ణ, డాక్టర్ ప్రియదర్శిని, నర్సింగ్ సూపరింటెండెంట్ ఆశ సజని, డాక్టర్ శోభాదేవి, డాక్టర్ భాను ప్రకాష్, డాక్టర్ సతీష్ కుమార్, డాక్టర్ శ్రీధర్ రెడ్డి, టెక్నికల్ స్టాఫ్ రామారావు తదితరులు ఉన్నారు.

గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగుల దినోత్సవం

విశాలాంధ్ర, తెనాలి : గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగుల దినోత్సవంగా గౌరవ ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి పుట్టినరోజును జరుపుకోవాలని ఏపి గ్రామ వార్డు సచివాలయ సంఘం బుధవారం పిలుపునిచ్చింది. మండలాలలో పురపాలక సంఘాలలో కార్పొరేషన్ జిల్లాల్లో కేక్ కటింగ్ కార్యక్రమాలు జరుపుకోవాలని నిర్వాహకులు ఎం.శేషుబాబు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా గ్రీటింగ్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సమావేశంలో పి.ఆసాదీప్, ఎల్.ఏడుకొండలు, తిరుపతిరావు, పి.భాస్కర్, ఎ.నాగార్జున, వీరేంద్రప్రసాద్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

9వ రోజుకు అంగన్‌వాడీల నిరసన సమ్మె

విశాలాంధ్ర - వినుకొండ : వినుకొండలో 9వ రోజుకు చేరిన నిరసన సమ్మె అంగనవాడీల నల్ల బ్యాడ్జీలతో నిరసన దీక్ష, ఆర్జీవి దిష్టిబొమ్మను పట్టణంలో దగ్ధం చేశారు. నరసరావుపేట రోడ్డు సురేష్ మహల్ వద్ద ఏఐటియుసి, సిఐటియు వినుకొండ ప్రాజెక్టు అధ్వర్యంలో సమ్మె సందర్భంగా సమ్మె చేస్తున్న అంగన్వాడీలను అనుచితమైన వ్యాఖ్యలతో దుర్భాషలాడిన సినీ డైరెక్టర్ రామ్ గోపాల్ వర్మ చిత్రపటాన్ని అంగన్వాడీలు దగ్ధం చేశారు. తమ సమస్యల పరిష్కారం కోసం మేము చేసే సమ్మెను అవహేళన చేసిన రామ్ గోపాల్ వర్మ లాంటి వాళ్లందరికీ బుద్ధి వచ్చే విధంగా అందరికీ తెలియజేసే విధంగా వర్మ చిత్రపటం దహనం చేయడం జరిగింది. అలానే సమ్మె నందు నల్ల రిబ్బనలను మూతికి కట్టుకొని నిరసన తెలియజేశారు. ఏ.ఎల్. ప్రసన్నకుమారి ఏఐటియుసి రాష్ట్ర నాయకురాలు శారమ్మ ఏ. అంజనేయులు బండి కోటయ్య నాయకులు జి. పద్మ, జె.పద్మ, ఎస్ కె. మున్ని పి. ఉమా శంకరి, శ్రీదేవి, కృష్ణకుమారి, ప్రసూనాంబ, విజయ కుమారి పాల్గొని నిరసన తెలిపారు.

23న వైకుంఠ ఏకాదశి



విశాలాంధ్ర, తెనాలి : ఈ నెల 23వ తేదీ శనివారం ఉదయం 4.30గం. వైకుంఠ ఏకాదశి సందర్భంగా ఆయల ఉత్తర ద్వార దర్శనం జరుగునని ఆలయ ధర్మకర్తమండలి చైర్మన్ కుంభం సాయిబాబు తెలిపారు. బుధవారం ఆలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రతిసంవత్సరంలాగే ఈసారి కూడా భక్తులకూ అన్ని విధాల సౌకర్యాలు కల్పిస్తున్నామని, భక్తులు విశేష సంఖ్యలో విచ్చేసి బంగారు శంఖతీర్థమును స్వీకరించి స్వామి అమ్మవార్ల కృపకు పాత్రులు కావాలని కోరారు. కార్యక్రమంలో ధర్మకర్తలి మండలి సభ్యులు పాల్గొన్నారు. మనకు ఏడాది సమయం దేవతలకు ఒక్కరోజుతో సమానం అని అందుకే 6 నెలలు దేవతలకు పగలు, మరో ఆరు నెలలు రాత్రి అని చెప్పారు. వైకుంఠ ఏకాదశి నుండి దేవతలక రాత్రి సమయం ముగిసిందని అర్థం. నిద్రనుండి లేచి వైకుంఠ ద్వారం తెరుచుకున్న రోజు. ఇందుకు సూచనగా వైష్ణవ ఆలయాల్లో వైకుంఠద్వారాన్ని తెరిచి ఉంచుతారు. ఈ ద్వారం గుండా లోపలకు వెళ్ళి స్వామిని దర్శించుకుంటే సకల పాపాలు హరించి పుణ్యం ప్రాప్తిస్తుందని భక్తుల నమ్మకం.

1724 ఎకరాలలో దెబ్బతిన్న శనగపంట

విశాలాంధ్ర-శావల్యాపురం : మిచౌంగ్ తుఫాన్ ప్రభావం వలన మండలంలోని ఆరు గ్రామాలలోని 1724 ఎకరాలలో శనగపంట దెబ్బతిన్నట్లు సర్వే టీం సభ్యులు అంచనా వేసినట్లు ఎంఏవో పల్లపోతు ప్రవీణ్ తెలిపారు. స్థానిక రైతుభరోసా కేంద్రంలో బుధవారం ఆయన మాట్లాడుతూ మండలంలోని వేల్పూరు-950 ఎకరాలు, పోట్లూరు-127 ఎకరాలు, కారుమంచి-205 ఎకరాలు, మతుకుమల్లి-67 ఎకరాలు, కొత్తలూరు-373 ఎకరాలు, శావల్యాపురం-2ఎకరాలలో శనగపంట దెబ్బతిన్నట్లు తెలిపారు. శనగపంటకు నష్టపరిహారం వర్తించదని, రైతులు తిరిగి సాగుచేసుకొనేందుకు ప్రభుత్వం 80 శాతం రాయితీపై శనగ విత్తనాలను పంపిణీ చేస్తుందన్నారు. శనగలు ధర క్వింటాకు రూ.8100 ఉండగా ప్రభుత్వ రాయితీపోను రూ.1620లకు అందజేస్తున్నట్లు తెలిపారు. మండలంలో 11 సచివాలయాల పరిధిలో మొక్కజొన్న-73.60 ఎకరాలు, వరి-34.50 ఎకరాలు, కంది-133.50 ఎకరాలు దెబ్బతిన్నట్లు అంచనా వేశారన్నారు. ప్రభుత్వం కందికి హెక్టారుకు రూ.10 వేలు, మొక్కజొన్నకి హెక్టారుకు రూ.12,500, వరికి హెక్టారుకు రూ.17 వేల చొప్పున నష్టపరిహారం ప్రకటించదన్నారు. పంటనష్టం జాబితాలను సచివాలయాలలో ప్రచురిస్తామని, రైతులు సరిచూసుకొని అభ్యంతరాలుంటే వెంటనే దరకాస్తు చేసుకోవచ్చన్నారు. రైతుల అభ్యంతరాలు పరిష్కరించిన తర్వాత తుదిజాబితాలను ప్రభుత్వానికి అందజేయడం జరుగుతుందని అన్నారు.

పన్ను బకాయిలు వెంటనే చెల్లించాలి

విశాలాంధ్ర-పొన్నూరు : పొన్నూరు పురపాలక సంఘంలోని గృహ యజమానులు, వ్యాపార సంస్థల వారు ఇంటి పన్ను, ఆస్తి పన్ను, నీటి కూళాయి, ఖాళీ స్థలం పన్నులు వ్యాపార సంస్థల పన్నులను ఈ నెల 31 లోపు చెల్లించాలని మున్సిపల్ కమిషనర్ నయూం అహ్మద్ బుధవారం కార్యాలయంలో మీడియాకు తెలిపారు. 2023 సంవత్సరానికి సంబంధించిన పన్నులు చెల్లించాలని చెల్లించని వారికి 2024 జనవరి నుంచి నూటికి రూ.2లు అపరాధ రుసుం వేయబడనని పేర్కొన్నారు.

టీడీపీ కంచుకోట అయిన పశ్చిమ నియోజకవర్గాన్ని బద్దలుకొడతా

'ఆత్మీయ సమావేశం'లో మంత్రి విడదల రజని

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : టీడీపీ కంచుకోట అయిన గుంటూరు పశ్చిమ నియోజకవర్గాన్ని బద్దలు కొడతానని మంత్రి, గుంటూరు పశ్చిమ నియోజకవర్గ వైసీపీ ఇన్‌ఛార్జ్ విడదల రజని అన్నారు. ఈ మేరకు బుధవారం గుంటూరులోని ఐటీసీ వెల్‌కం హోటల్ నందు గుంటూరు పశ్చిమ నియోజకవర్గం ఆత్మీయ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి విడదల రజని మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్ ఆదేశాల మేరకు తాను గుంటూరు పశ్చిమ నియోజకవర్గ వైసీపీ ఇన్‌ఛార్జ్‌గా నియమించినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. జగనన్నే మన బలం అంటూ వైసీపీ పార్టీని అధికారంలోకి తీసుకొచ్చేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. పశ్చిమ నియోజకవర్గాన్ని గెలుపించుకునేందుకు ప్రణాళికా బద్ధంగా అందరూ కలిసి కట్టుగా పని చేసి పశ్చిమాన్ని గెలుపించుకుందామని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యే మద్దాళి గిరిధర్ పార్టీ నాయకులు..కార్యకర్తలను సమన్వయం చేసుకోవడంలో మంచి అవగాహన ఉన్న వ్యక్తి అని, ఈ నేపథ్యంలో ఆయన ఆధ్వర్యంలో ఎలాంటి అభిప్రాయ భేదాలు లేకుండా రానున్న ఎన్నికల్లో పశ్చిమ నియోజకవర్గంలో వైసీపీ జెండా ఎగురవేసేందుకు కష్టించి పని చేయాలన్నారు. ఈ సమావేశానికి మద్దాళి గిరిధర్ అధ్యక్షత వహించారు. ఈ సమావేశంలో నగర మేయర్ కావటి శివనాగ మనోహర్ నాయుడు, డిప్యూటీ మేయర్లు వనమా బాలవజ్రబాబు, షేక్ సజీల, జీడీసీసీ బ్యాంక్ చైర్మన్ లాలుపురం రాము, మాజీ డిప్యూటీ మేయర్ తాడిశెట్టి మురళీమోహన్, డాక్టర్ సెల్ జిల్లా గుంటూరు జిల్లా అధ్యక్షులు వై షేక్, వైసీపీ నగర మహిళా అధ్యక్షురాలు గనిక ఝాన్సీ, వికలాంగుల రాష్ట్ర చైర్మన్ ముంతాజ్ పఠాన్, కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, ఎమ్మెల్సీ చంద్రగిరి ఏసురత్నం తనయుడు ధీరజ్, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జనవరి 5న తుది ఓటర్ల జాబితా

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: ఎస్ఎస్ఆర్ 2024 డ్రాఫ్ట్ ఓటర్ల జాబితా తరువాత వచ్చిన అన్ని రకాల క్లైమ్‌లను పరిష్కరించి సచ్ఛమైన తుది ఓటర్ల జాబితాను జనవరి 5వ తేదిన ప్రచురించడం జరుగుతుందని సంయుక్త కలెక్టర్ జి.రాజకుమారి తెలిపారు. బుధవారం మధ్యాహ్నం కలెక్టరేట్‌లోని వీసీ సమావేశ మందిరంలో సంయుక్త కలెక్టర్ రాజకుమారి, గుంటూరు నగరపాలక సంస్థ కమీషనర్ కీర్తి చేకూరి, తెనాలి సబ్ కలెక్టర్ గీతాంజలి శర్మ, జిల్లా రెవెన్యూ అధికారి చంద్రశేఖరరావు తో కలసి ఓటర్ల జాబితా స్పెషల్ సమ్మరీ రివిజన్ 2024 పై రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. సంయుక్త కలెక్టర్ మాట్లాడుతూ ఎస్ఎస్ఆర్ 2024లో భాగంగా డిసెంబర్ 9వ తేది వరకు వచ్చిన క్లెయిమ్స్, అభ్యంతరాలలో ఇప్పటి వరకు పరిష్కరించబడిన వాటిని రాజకీయ పార్టీ ప్రతినిధులకు తెలియజేయడం జరిగింది. సమావేశంలో ఈఆర్వోలు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు ఎ.రవిందరరావు, లక్ష్మీకుమారి, ఆర్డీవో శ్రీకర్ పాల్గొన్నారు.

ఆడుదాం ఆంధ్రా నిర్వహణ పనుల పరిశీలన

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: ఈ నెల 26వ తేది నుండి జిల్లాలో జరుగనున్న ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా స్థానిక నల్లపాడు లోని లయోలా పబ్లిక్ స్కూల్, ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల, ఏటుకూరు లోని సత్యసాయి స్కూళ్ళలోని గ్రౌండ్లలో ఆటల పోటీల నిర్వహణకు చేపట్టిన పనులను జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి, సంయుక్త కలెక్టర్ జి. రాజకుమారి, నగరపాలక సంస్థ కమీషనర్ కీర్తి చేకూరితో కలసి బుధవారం సాయంత్రం పరిశీలించారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన మేరకు క్రీడలకు అవసరమైన ఆట స్థలాలతో పాటు మౌలిక వసతులు కూడా చక్కగా ఏర్పాటు చేయాలన్నారు.

డీఎస్సీ నిర్వహించకుంటే నిరుద్యోగుల ఆగ్రహానికి గురవ్వక తప్పదు

ఏఐవైఎఫ్ పల్నాడు జిల్లా కన్వీనర్ సుభాని

విశాలాంధ్ర-చిలకలూరిపేట: జగన్ మోహనరెడ్డి ప్రభుత్వం నిరుద్యోగ లోకానికి తీవ్ర అన్యాయం చేసిందని ఏఐవైఎఫ్ పల్నాడు జిల్లా కన్వీనర్ షేక్ సుభాని అన్నారు. చిలకలూరిపేట సిపిఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి ప్రతిపక్షంలో ఉండి పాదయాత్ర చేసే సమయంలో నిరుద్యోగులకు ఉద్యోగ హామీల వర్షం కురిపించారని, ప్రతి ఏటా జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తానని, మెగా డీఎస్సీ నిర్వహించి ఉపాధ్యాయ ఉద్యోగాలను భర్తీ చేస్తానని, హామీ ఇచ్చినటువంటి జగన్మోహన్ రెడ్డి, వైసిపి ప్రభుత్వం ఏర్పాటయ్యాక హామీలన్నీ తుంగలో తొక్కారని విమర్శించారు. వేలకు వేలు కోచింగ్ సెంటర్లకు ఫీజులు చెల్లిస్తూ, తల్లిదండ్రులకు భారం అవుతూ దిక్కుతోచని స్థితిలో నిరుద్యోగులు ఉన్నారని తెలిపారు. కేంద్రం ప్రవేశపెట్టిన నూతన జాతీయ విద్యా విధానం ద్వారా విద్యార్థులు మాత్రమే నష్టపోవడం లేదని, నిరుద్యోగులు సైతం నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా వెంటనే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి స్పందించి మెగా డిఎస్సి నిర్వహించాలని డిమాండ్ చేశారు.లేకుంటే రానున్న 2024 ఎన్నికల్లో నిరుద్యోగుల ఆగ్రహానికి గురవ్వక తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి యువజన నాయకులు మల్లికార్జున, నవీన్, అరుణ్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

ఈ-క్రాప్ నమోదు తప్పని సరిగా చేయించుకోవాలి

విశాలాంధ్ర-రెంటచింతల: అన్నదాతలు ప్రతి ఒక్కరూ ఈ-క్రాప్ చేయించుకోవాలని జిల్లా వ్యవసాయ సలహామండలి చైర్మన్ కుర్రి సాయిమార్కొండారెడ్డి కోరారు. బుధవారం తుమ్మకోట రైతుభరోసా కేంద్రాన్ని తనిఖీ చేశారు. రికార్డులు పరిశీలించారు. విత్తనాలు, ఎరువులు సక్రమంగా రైతులకు సరఫరా చేస్తున్నారని ఆరాతీశారు కరవు మండలంగా ప్రకటించటం, పంట నష్టపరిహారాన్ని మంజూరు, చెరువులకు తాగునీరు అందించాలని గ్రామస్థుల వినతిని ఉన్నతాధికార్లకు తెలియజేసి సమస్య పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. వీరి వెంట సర్పంచి బాలునాయక్, పోట్ల ముత్తయ్య, సైదా, వెంకయ్య, శ్రీలత ఉన్నారు.

నేడు జగన్ పుట్టినరోజు, సెమీ క్రిస్మస్ వేడుకలు

విశాలాంధ్ర-చిలకలూరిపేట: చిలకలూరిపేట వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జీ మల్లెల రాజేష్ నాయుడు, పార్టీ నాయకులు ఆధ్వర్యంలో గురువారం ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు, సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించనున్నారు. బుధవారం స్థానిక పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. రాజేష్ నాయుడు మాట్లాడుతూ.. గురువారం ఉదయం స్థానిక పార్టీ కార్యాలయంలో ముఖ్యమంత్రి జన్మదిన వేడుకల కేక్ కటింగ్, మెగా రక్తదాన శిబిరం నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. అదేవిధంగా ప్రభుత్వాసుపత్రి, వృద్ధాశ్రమాలలో అన్నదానం, సేవా కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పట్టణంలోని పాత పశువులసంత ప్రక్కన ఉన్న గోల్కొండ గార్డెన్స్ లో సాయంత్రం 6 గంటల నుండి సెమీ క్రిస్మస్ వేడుకలు జరగనున్నట్లు వెల్లడించారు. గతంలో చిలకలూరిపేట ప్రాంతంలో ఎన్నడు జరగని విధంగా సెమీక్రిస్మస్ వేడుకలు భారీస్థాయిలో నిర్వహించనున్నట్లు వివరించారు. చిలకలూరిపేట నియోజకవర్గ ప్రజానీకం ఇదే ఆహ్వానంగా భావించి పెద్దఎత్తున హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో పార్టీ పట్టణ క్లస్టర్-1 అధ్యక్షులు పఠాన్ తలహాఖాన్, బండారు జయకుమార్, కొచ్చర్ల కిషోర్, బుల్లబ్బాయి, మైలా రాజేష్, మర్దు, గుంజి వీరాంజనేయులు, రామిశెట్టి శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

సమాజానికి మేలు జరిగేలా మహా కాలభైరవ యాగం

విశాలాంధ్ర-సత్తెనపల్లి రూరల్ : భక్తిశ్రద్ధలతో వ్యయ ప్రయాసలకోర్చి నిత్య విద్యానంద స్వామి వారు మన ప్రాంతంలో నిర్వహిస్తున్న మహా కాలభైరవ యాగం దీక్షా ఫలాలు ప్రజలకు అంది, సమాజం సుభిక్షంగా ఉండాలని రాష్ట్ర జలవనరుల శాఖా మంత్రి అంబటి రాంబాబు ఆకాంక్షించారు. సత్తెనపల్లిలోని నరసరావుపేట రోడ్డులో బుధవారం నిర్వహిస్తున్న పాంచాహ్నిక దీక్షా శిబిరంలో అంబటి పాల్గొని పూజా కార్యక్రమాలు నిర్వహించి స్వామివారి ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా మంత్రి అంబటి రాంబాబు మాట్లాడుతూ ఐదు రోజులపాటు అకుంఠిత దీక్షతో సమాజ శ్రేయస్సు కోసం స్వామివారు నిర్వహిస్తున్న ఈ దీక్ష ఎంతో గొప్పది అన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ నాయకులు చల్లంచర్ల సాంబశివరావు, పల్నాడు జిల్లా వాణిజ్య విభాగం అధ్యక్షులు అచ్యుత శివప్రసాద్, అడ్వకేట్ బగ్గీ నరసింహారావు, స్థానిక నాయకులు, నిర్వాహకులు తదితరులు ఉన్నారు.

విశాలాంధ్ర
బాపట్ల జిల్లా

మట్టిలోని మాణిక్యాలను వెలికితీయడానికే ఆడుదాం..ఆంధ్రా...

విశాలాంధ్ర - బాపట్ల : మట్టిలోని మాణిక్యాలను వెలికితీయడానికే సచివాలయాల స్థాయిలో ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాలను చేపట్టనున్నామని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి తెలిపారు. తాడేపల్లిలోని సీఎం క్యాంప్ కార్యాలయం నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లతో రాష్ట్ర ముఖ్యమంత్రి బుధవారం వీక్షణ సమావేశం నిర్వహించారు. క్రీడలపై ఆసక్తి ఉన్న క్రీడాకారులను మరింత ప్రోత్సహించడం, జాతీయ, అంతర్జాతీయ స్థాయి క్రీడాకారులుగా తయారు చేయడమే కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని రాష్ట్ర ముఖ్యమంత్రి అన్నారు. మండల,నియోజకవర్గ,జిల్లా స్థాయిలో క్రీడలు నిర్వహించాలన్నారు. విజేతలకు బహుమతులు ఇవ్వాలని ఆయన సూచించారు. తదుపరి అధికారులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. సచివాలయాల స్థాయిలో క్రీడా బృందాలను అధికారులు ఏర్పాటు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా తెలిపారు. జిల్లా సంయుక్త కలెక్టర్ సి.హెచ్ శ్రీధర్,జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ చీఫ్ కోచ్ కె.పాల్, డిఎల్‌డిఓ రాజేష్,వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఎస్. విజయమ్మ, డీఈవో రామారావు తదితరులు పాల్గొన్నారు.

కుట్టుమిషన్లు, గ్రైండింగ్ మిషన్లు పంపిణీ

విశాలాంధ్ర - బాపట్ల : స్థానిక అన్నం సతీష్ కాపు కళ్యాణ మండపంలో బాపట్ల కాపు సేవా సంఘం ఆధ్వర్యంలో బాపట్ల ,పరిసర గ్రామాలలోని వితంతులు,అనాధలు,ఆర్థికంగా వెనుకబడిన 14 మంది మహిళలకు లక్ష రూపాయల విలువైన ఉషా కుట్టు మిషన్లు, గ్రైండింగ్ మిషన్లను బుధవారం పంపిణీ చేశారు.అధ్యక్షులు పి.భాస్కరరావు మాట్లాడుతూ 2002లో కాపు సేవా సంఘం ప్రారంభించినప్పటి నుండి వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు.రాబోవు రోజులలో అనేక సేవా కార్యక్రమాలు చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో రాఘవరావు,తులసి సాయిదాస్,కె.సురేష్,ఇతర కాపు సంఘం కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

స్త్రీల క్రిస్మస్ వేడుక

విశాలాంధ్ర - బాపట్ల : స్థానిక సిబిజెడ్ చర్చిలో స్త్రీల క్రిస్మస్ ఘనంగా నిర్వహించారు.ప్రత్యేక అతిథిగా ఆలివ్ భూన్ పాల్గొని ఆమె ప్రసంగిస్తూ ఆత్మీయంగా పేదవారైనా ప్రజలకు రక్షణను అందించుటకు యేసుక్రీస్తు ప్రపంచ కేంద్రస్థానమైన బేత్లేహేములో రక్షకుడిగా,రాజుగా జన్మించాడని,ఆనాడు ప్రభువు జన్మించినప్పుడు గొల్లలు ఆయన గురించి ప్రచురణ పరిచారన్నారు. మనం కూడా మన జీవితాల ద్వారా క్రీస్తును ప్రచురణ పరచడమే నిజమైన క్రిస్మస్ అని తెలియజేశారు. అనంతరం జి.ఎలీషారావు క్రిస్మస్ గ్రీటింగ్సలిపారు. సాంస్కృతిక కార్యక్రమాలు, స్త్రీల సమాజం వారిచే కోలాటం, క్రీస్తుని మరుచుట అనే స్క్రిప్ట్ ప్రదర్శించారు. స్త్రీల కమిటీ వారిచే కేక్ కటింగ్,క్యాండిల్ లైట్ సర్వీస్‌తో,పేదవారికి దుప్పట్లు పంపిణీ నిర్వహించారు. ఆత్మీయ అతిథి టి.రత్న కుమారి,పాస్టరమ్మ ఎం. డైసీ, వసంతమ్మ, దీనమ్మ, పాస్టర్ ఎం.పవిత్ర కుమార్, ప్రోగ్రాం కమిటీ చైర్మన్ జె.క్రిస్టఫర్,స్త్రీల కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

యువగళంలో బాపట్ల తెలుగు మహిళలు

విశాలాంధ్ర - బాపట్ల : టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన యువగళం ముగింపు సభలో బాపట్ల తెలుగు మహిళలు మేము సైతం అంటూ పాల్గొన్నారు. విజయనగరం జిల్లా పోలిపల్లిలో నిర్వహించనున్న యువగళం విజయోత్సవ సభకు బాపట్ల టిడిపి ఇంచార్జ్ వేగేశన నరేంద్ర వర్మ సారధ్యంలో బాపట్ల తెలుగు మహిళలు పళ్ళం సరోజిని,కూచిపూడి ఝాన్సీరాణి,దగ్గుమల్లి ఝాన్సీ,నజ్మాలు పాల్గొన్నారు. వేగేశన నరేంద్ర వర్మ సారథ్యంలో బాపట్లలో తెలుగుదేశం పార్టీ నూతన ఉత్తేజంతో గెలుపే లక్ష్యంగా తెలుగు మహిళలు నిరంతరం శ్రమిస్తున్నారు.పార్టీ కార్యక్రమాలకు ప్రజలతో మమేకమవుతూ టిడిపి అధినేత ఆశయాలకు నరేంద్ర వర్మ సారథ్యంలో కష్టపడి పని చేయటం వారు పనితీరుకు అద్దం పడుతుంది.నారా లోకేష్ యువగళం సభలో పాల్గొని పార్టీపై వారికి ఉన్న మమకారాన్ని నిబద్ధత వ్యక్తమౌతుంది.

పార్కుల పనులు పరిశీలించిన కరణం



విశాలాంధ్ర - చీరాల రూరల్ : మునిసిపాలిటీ పరిధిలోని 31వ వార్డులో, ఎన్ఆర్అండ్‌పీఎం హైస్కూల్, మునిసిపల్ కార్యాలయంల వెనుక జరుగుతున్న పార్కుల అభివృద్ధి పనులను స్థానిక శాసన సభ్యులు కరణం బలరామ కృష్ణమూర్తి పరిశీలించారు. అధికారులకు తగు సూచనలు అందించారు. మున్సిపల్ చైర్మన్ జంజనం శ్రీనివాసరావు, డీఈ యేసయ్య, ఏఈ కట్టా రవికుమార్,కొండ్రు బాబ్జీ,సల్లూరి అనిల్, గొట్టిపాటి ఎబినేజరు, పొత్తూరి సుబ్బయ్య, వాసిమళ్ల రత్నం, భూషణం, మామిడాల సుబ్బారావు, చిలుకోటి శ్రీనివాసరావు,చిన్ని లీలాధర్ పాల్గొన్నారు.

పాదరక్షలు పంపిణీ

విశాలాంధ్ర, తెనాలి : తెనాలి పాతగవర్నమెంట్ హాస్పటల్ నందు నటరాజ్ జ్యూయలర్స్ వారు 25మంది నిరుపేద భోద వ్యాధిగ్రస్తులకు, కుష్ఠువ్యాధిగ్రస్తులకు అవసరమైన పాదరక్షలు ఉచితంగా పంపిణీ చేశారని లెప్రా సొసైటి రాష్ట్ర సమన్వయ కర్త యం.రాధిక తెలిపారు. ఆమె మాట్లాడుతూ లెప్రా సొసైటి ద్వారా ప్రతి నెలా 3వ బుధవారం స్థానిక గవర్నమెంటు ఆసుపత్రి నందు కుష్టు మరియు బోధవ్యాధి గ్రస్తులకు స్వయం సంరక్షణ శిబిరములు నిర్వహించి దాతల సహకారంతో పాదరక్షలు అందిస్తున్నట్లు చెప్పారు.

రేపల్లె అసెంబ్లీ సీటుపై ఊహలు...వ్యూహాలు

- సమన్వయ కర్తకు సహకరించని పార్టీ శ్రేణులు
- మోపిదేవి మంతనాలు.... ఆగని వలసలు

విశాలాంధ్ర - రేపల్లె : రాజకీయ సమీకరణలు మారడంతో వైసీపీలో అనిచ్చిత పరిస్థితులు నెలకొన్నాయి. నియోజకవర్గ సమన్వయకర్తగా డాక్టర్ గణేష్‌ను ఎంపిక చేయటంతో మోపిదేవి అనుచరులు సహకరించేది లేదని స్పష్టం చేస్తున్నారు. పార్టీతో సంబంధంలేని వ్యక్తిని తీసుకువస్తే ఎలా సహకరిస్తామని పార్టీ శ్రేణులు ప్రశ్నిస్తున్నారు. మోపిదేవికి సీటు లేకపోతే పార్టీ వీడతామనే సంకేతాలు ఇస్తున్నారు. ఈ నేపథ్యంలో ఎంపీ మోపిదేవి అధిష్టాన నిర్ణయానికి కట్టుబడి పని చెయ్యాలని నచ్చచెప్పేందుకు చేస్తున్న ప్రయత్నాలు ఏమాత్రం ఫలించే అవకాశం కనిపించటం లేదు. ఇప్పటికే పలువురు వైసీపీ నాయకులు, కార్యకర్తలు యూటర్న్ తీసుకున్నారనే చర్చ జరుగుతోంది. డాక్టర్ గణేష్‌ను వైసీపీ అధిష్టానం సమన్వయకర్తగా నియమించి నెల రోజులు గడుస్తున్నా, పార్టీ శ్రేణులు అతనిని కలుపుకోలేదు.అందుకు కారణం గణేష్ ది టీడీపీ రాజకీయ నేపథ్యం ఉన్న కుటుంభమనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. వైసీపీ ఏర్పడిన నాటినుండి దాదాపు పది సంవత్సరాల పాటు పార్టీ జెండాలు మోసామని, నియోజకవర్గ ప్రజలతో సత్సంబంధాలు లేని వ్యక్తులను మోయాల్సిన అవసరం లేదని చెప్తున్నారు.మోపిదేవిని కాదని అధిష్టానం తీసుకుంటున్న చర్యలు పార్టీ శ్రేణులు జీర్ణించుకోలేకపోతున్నారు. పార్టీకి ద్వితీయశ్రేణి నాయకత్వం దూరమైతే గ్రామాల్లో, కిందిస్థాయిలో పార్టీ శ్రేణులు చేసే నష్టం అంతా ఇంతా కాదనే విషయాన్ని మరచి అధిష్టానం ఒంటెద్దు పోకడలు పోతుందని సొంత పార్టీ నేతలే విమర్శిస్తున్నారు.మరో ప్రక్క సామాజిక వర్గాలను సాకుగా చూపించి వీధికో వినాయకుడు అన్న రీతిగా ఎవ్వరికీ వారు సీటు మాకేనంటూ ప్రచారం చేసుకుంటున్నారు. సమన్వయకర్తగా మాత్రమే గణేష్‌ను అధిష్టానం తీసుకుంది,సీటు విషయంలో తప్పకుండా ఆలోచన చేస్తుందనే ప్రచారం జరుగుతోంది.అభ్యర్థిని మార్చకపోతే అధినాయకుడే మారే ప్రమాదం ఉందని ద్వితీయ శ్రేణి నాయకులు హెచ్చరిస్తున్నారు.అసెంబ్లీ సీటు అంగట్లో దొరికే స్వీటులా ఇక్కడి నాయకులు ఎవ్వరికీ వారు సీటు కోసం ప్రయత్నాలు చేస్తున్నామని ప్రకటనలు చేస్తున్నారు.తెరపైకి డాక్టర్ గణేష్ రాకముంద గౌడ సామాజిక వర్గానికి చెందిన ఒక వ్యక్తి సీటు నాకేనంటూ ప్రచారం చేశాడు.కాపు సామాజిక వర్గానికి చెందిన మరో నేత కూడా తనకే సీటు అంటూ హడావిడి చేశారు.ప్రస్తుతం గౌడ సామాజికవర్గానికి చెందిన వైసీపీ నాయకుడు న్యాయవాది బొర్రా శ్రీనివాసరావు రేపల్లె అసెంబ్లీ సీటు ఇస్తే మోపిదేవికి ఇవ్వాలి లేకపోతే తనకు ఇవ్వాలని కోరుతున్నారు. ప్రజా నాయకుడిగా పార్టీలో పనిచేసిన తనకు మంచి పరిచయాలు ఉన్నాయని చెబుతున్నారు. మరో ప్రక్క కాపు సామాజికవర్గంలో ఎవ్వరికీ సీటు ఇచ్చినా తాము కలిసి పనిచేస్తామని, డాక్టర్ గణేష్‌కు ఇస్తే మాత్రం రెబల్ అభ్యర్థిగా పోటీలో ఉంటానని హెచ్చరిస్తున్నారు.

ఓటర్ల జాబితా ప్రచురించడానికి ప్రతినిధులు సహకరించాలి

- పాలా భాస్కర్

విశాలాంధ్ర - బాపట్ల : జిల్లాలో ఓటర్లు జాబితా ప్రచురించడానికి రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకరించాలని ఓటర్లు జాబితా పరిశీలకులు పాలా భాస్కర్ కోరారు. బుధవారం స్థానిక కలెక్టరేట్‌లోని జిల్లా కలెక్టర్ ఛాంబర్‌లో ఓటర్లు జాబితా ప్రచురించడానికి తీసుకోవలసిన చర్యలపై రాజకీయ పార్టీల ప్రతినిధులు, అధికారులతో ఓటర్ల జాబితా పరిశీలకులు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఓటర్ల జాబితా పరిశీలకులు మాట్లాడుతూ జిల్లాలో ఓటర్ల నమోదు, తొలగింపులు, మార్పుల కోసం 1,82,816 అన్ని రకాల దరఖాస్తులు వచ్చాయన్నారు. ఇంకను 11,124 దరఖాస్తులు పెండింగులో ఉన్నాయన్నారు. జిల్లాలో ఫారం-6లు 2,148 దరఖాస్తులు, ఫారం-7లు 7,980 దరఖాస్తులు, ఫారం-8లు 996 దరఖాస్తులు పెండింగులో ఉన్నాయన్నారు. జిల్లాలో పెండింగ్ ఉన్న దరఖాస్తులు ఈనెల 25 తేదీలోగా పరిష్కరించడానికి చర్యలు తీసుకోవాల నిఅధికారులకు ఆదేశించారు. జిల్లాలో జనవరి 5 నాటికి ఓటర్లు జాబితా ప్రచురించ డానికి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా, జాయింట్ కలెక్టర్ సి.హెచ్ శ్రీధర్, జిల్లా రెవెన్యూ అధికారి పి.వెంకట రమణ,రాజకీయ పార్టీల ప్రతినిధులు ఆర్.వి. నరసింహారావు, కె.కోటేశ్వరరావు, కె.వి. రామకృష్ణ, డి.రవి,ఎస్.కె.మహమ్మద్ గౌస్,కె.కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీల నిరవధిక దీక్షలు

విశాలాంధ్ర - రేపల్లె : అంగన్వాడీల న్యాయమైన సమస్యలను పరిష్కరించకుండా రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీలను భయభ్రాంతులకు గురిచేయాలనుకుంటే సహించేదిలేదని ఎఐఎఫ్టీయూ జిల్లా నాయకులు మర్రివాడ వెంకట్రావు హెచ్చరించారు. స్థానిక తాలూకా కార్యాలయం వద్ద అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో జరుగుతున్న నిరవధిక సమ్మె 9వ రోజుకు చేరుకుంది. బుధవారం సమ్మె చేస్తున్న కార్మికులకు ఎఐఎఫ్టయూ నాయకులు వెంకట్రావు,దొంతు శ్రీనివాసరావులు సంఘీభావం తెలిపారు. అనంతరం వెంకటరావు మాట్లాడుతూ రాష్ట్రంలోని అంగన్వాడీ కేంద్రాల ద్వారా 23 లక్షల మంది చిన్నారులకు, 6 లక్షల మంది గర్భవతులకు,బాలింతలకు అంగన్వాడీలు సేవలందిస్తున్నారని ఆయన చెప్పారు.మహిళా శిశు సంక్షేమం కోసం శ్రమిస్తున్న అంగన్వాడీలకు కనీస వేతనాలు చెల్లించేందుకు ప్రభుత్వం ముందుకు రాకపోవడం దుర్మార్గమన్నారు. అంగన్వాడీల సమస్యలను సత్వరం పరిష్కరించాలని వెంకట్రావు డిమాండ్ చేశారు. శిబిరంలోనే చిన్నారులకు ఆహారం గత తొమ్మిది రోజులుగా తాలూకా కార్యాలయం వద్ద అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరుగుతున్న నిరవధిక సమ్మెలో భాగంగా బుధవారం అంగన్వాడీ కేంద్రాలలోని చిన్నారులను శిబిరానికి తీసుకువచ్చి ఆహారాన్ని అందించి ప్రభుత్వానికి నిరసనను తెలిపారు. ఎఐటియుసి రాష్ట్ర సమితి సభ్యులు పి.నాగాంజనేయులు,ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర సమితి సభ్యులు గొట్టుముక్కల బాలాజీ,అసోసియేషన్ జిల్లా కన్వీనర్ జి.నాగమల్లేశ్వరమ్మ, వై. కనకదుర్గ, అరుణశ్రీ, శ్రీలేఖ, విజయ, సునీత,అనూష, తులసి, ఉమా,దుర్గ త్రివేణి పాల్గొన్నారు.

ఏసుక్రీస్తు జీవితం ఆదర్శనీయం

విశాలాంధ్ర-విజయపురిసౌత్: యేసుక్రీస్తు జీవితం అందరికీ ఆదర్శణీయమని ఫాస్టర్ జి.దావీదు అన్నారు. విజయపురిసౌత్ లోని గెత్సేమనే ఫ్రీ చర్చిలో బుధవారం సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఫాస్టర్ దావీదు మాట్లాడుతూ సర్వమానవాళికి జాలి, దయ, సహనం, నేర్పిన మహా అవతారం ఏసుక్రీస్తు అన్నారు. ప్రభువైన యేసుక్రీస్తు మానవుడిగా మన మధ్య జన్మించిన రోజే క్రిస్మస్ పర్వదినమని అన్నారు. పాపాల్లో నుంచి మానవులను రక్షించేందుకు ఆ దేవుడు మనిషి రూపంలో భూమిపైకి వచ్చారని తెలిపారు. క్రీస్తు సందేశాలను సమస్త మానవాళి ఆచరించాలని సూచించారు.

వైద్య చరిత్రలో ఆరోగ్యశ్రీ మైలురాయి

విశాలాంధ్ర - చీరాల : వైద్య చరిత్రలో అతి పెద్ద మైలురాయిగా వైఎస్ఆర్ అర్యోగ్యశ్రీ నిలుస్తుందని చీరాల శాసన సభ్యులు కరణం బలరామకృష్ణ మూర్తి అన్నారు. మునిసిపాలిటీ 7వ వార్డులో డాక్టర్ వైయస్సార్ ఆరోగ్యశ్రీ కార్డ్స్ ద్వారా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి 5 లక్షల నుంచి 25 లక్షల వరకు పెంచిన ఆరోగ్య శ్రీ కార్డులను శాసనసభ్యులు కరణం బలరామకృష్ణమూర్తి పంపిణీ చేశారు.ఈ సందర్భంగా కరణం బలరామ కృష్ణ మూర్తి మాట్లాడుతూ రాష్ట్రంలోనే కాకుండా దేశంలోనే ఎక్కడా లేని విధంగా పేద మధ్య తరగతి ప్రజలకు ఉచిత వైద్య సదుపాయాలను అందించిన ఘనత వైఎస్ఆర్సిపి పార్టీదన్నారు.పేద ప్రజలు ఎవరు ఇబ్బంది పడకూడదని వారి ఆరోగ్య రీత్యా ఎటువంటి సమస్యలు వచ్చిన ఏ హాస్పిటల్‌కి వెళ్లిన ఆరోగ్యశ్రీ కార్డు ద్వారా ఏ ఆపరేషన్ చేయించుకున్న ఈ వైసీపీ ప్రభుత్వంలో 25 లక్షల వరకు ఉచిత వైద్యం అందించడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం అందిస్తున్న ఉచిత వైద్య సదుపాయాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మున్సిపల్ చైర్మన్ జంజనం శ్రీనివాసరావు, వైస్ చైర్మన్ బొనిగల జైసన్ బాబు,జిల్లా కార్యదర్శి శిఖా సురేష్, యాతం మేరీబాబు, సునీల్, స్థానిక ప్రజలు,ఏఎన్ ఎం లు,ఆశా వర్కర్స్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

నేడు చెకుముకి సైన్సు పోటీ పరీక్ష

విశాలాంధ్ర - నిజాంపట్నం : జన విజ్ఞాన వేదిక నిజాంపట్నం మండల శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 21న గురువారం నిజాంపట్నం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండలంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులకు చెకుముకి సైన్సు పోటీ పరీక్ష నిర్వహిస్తున్నట్లు జన విజ్ఞాన వేదిక నిజాంపట్నం మండల శాఖ అధ్యక్షులు దబ్బకూటి హరిబాబు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.మండల పరిధిలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల నుండి 8,9,10 తరగతులలోని ప్రతి తరగతి నుండి ఎంపికైన ఒక్కరూ చొప్పున ముగ్గురు విద్యార్థులు ఈ పరీక్షలో పాల్గొనాల్సి ఉంటుందని తెలిపారు.ఈ పరీక్ష పూర్తిగా బహుళైచ్చిక ప్రశ్నలతో 50 మార్కులకు నిర్వహించడం జరుగుతుందన్నారు.ప్రథమ బహుమతి సాధించిన పాఠశాలల విద్యార్థులకు సర్టిఫికెట్స్, బహుమతులు అలాగే మిగిలిన విద్యార్థులకు సర్టిఫికెట్స్ ఇవ్వడం జరుగుతుందన్నారు.ఈ పరీక్షలో మండలంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులు పాల్గొనాలని అయన కోరారు.ఈ కార్యక్రమంలో జనవిజ్ఞాన వేదిక అధ్యక్షులు శ్రీమన్నారాయణ, కార్యదర్శి ప్రసాద్, సభ్యులు హుస్సేన్,కుమార్, సత్యనారాయణ, విజయలక్ష్మి, చంద్రయ్య పాల్గొన్నారు.

వేగేశన ఆధ్వర్యంలో క్రిస్మస్ సంబరాలు

- వేలాది మంది విశ్వాసులతో కిటకిటలాడిన సభా ప్రాంగణం
- దైవ కార్యాలు అంటే వర్మకే సాధ్యం అంటున్న ప్రజలు

విశాలాంధ్ర - బాపట్ల : వేగేసన ఫౌండేషన్ ఆధ్వర్యంలో చైర్మన్ వేగేశన నరేంద్ర వర్మ ఏర్పాటు చేసిన గ్రాండ్ క్రిస్మస్ వేడుక మంగళవారం అత్యంత వైభవంగా కనుల పండుగగా జరిగింది.బాపట్ల విలియంబుత్ జూనియర్ కళాశాల మైదానం క్రిస్మస్ కాంతులతో విరజిల్లింది.నియోజకవర్గం నుంచి గ్రామ గ్రామాన ప్రజలు తండోపతండాలుగా వేల సంఖ్యలో గ్రాండ్ క్రిస్మస్ వేడుకలకు హాజరు కావడం గమనార్హం. ఈ గ్రాండ్ క్రిస్మస్ వేడుకలో మైమరిపించేలా సంగీతం,గీతాలాపన, బాణాసంచా,క్యాండిల్ సర్వీస్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.వేగేసన నరేంద్ర వర్మ ఏర్పాటు చేసిన గ్రాండ్ క్రిస్మస్ వేడుకను ప్రజలు కొనియాడారు.ప్రజల కల్పించిన సౌకర్యాలు ఏర్పాట్లు చేసిన ఆతిథ్యం వారిని ఎంతో అబ్బురు పరిచింది. వేగేశన నరేంద్రవర్మ క్రైస్తవ విశ్వాసులను ఉద్దేశించి మాట్లాడుతూ బైబులు వాక్యాను సారం ఎదుటివారికి సేవా సాయం చేసే గుణాన్ని అలవర్చు కున్నానని తెలిపారు. రాబోవు కాలంలో ప్రజలకు మరింత చేరువుగా ఎక్కువ సాయం చేసే విధంగా ప్రభు దీవెనలు తనకు తోడుగా ఉండాలని ప్రజల ఆశీస్సులు తనకు మెండుగా ఉండాలని ప్రార్థించాలన్నారు. సేవకుడిగా ఉన్న నేను ప్రజాసేవకుడిగా మారాలన్నదే నా ద్వేయమని అది ప్రజలందరి చేతుల్లో ఉందని ప్రజలు ఆలోచించి నిర్ణయం తీసుకోవాలని ఉద్ఘాటించారు.బ్రదర్ కొండ్రు శ్రీకాంత్ వేగేశన జీవిత ప్రస్థానం కళ్ళకు కట్టేలా ప్రజలకు వివరించడం ప్రజలను ఆలోచింపజేసింది.గ్రాండ్ క్రిస్మస్ వేడుక ఘనంగా జరగటంపై హర్షం వ్యక్తం చేస్తూ ప్రభువైన క్రీస్తుకు అశేష క్రైస్తవ విశ్వాసులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

పేద విద్యార్థుల భవిష్యత్తుకు రాష్ట్ర ప్రభుత్వం బంగారు బాట

- కలెక్టర్ పి.రంజిత్ బాషా

విశాలాంధ్ర - బాపట్ల : ప్రతిభావంతులైన పేద విద్యార్థుల భవిష్యత్తుకు రాష్ట్ర ప్రభుత్వం బంగారు బాటలు వేస్తుందని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా తెలిపారు. జగనన్న విదేశీ విద్యా దీవెన,సివిల్ సర్వీసెస్ ప్రోత్సాహక పథకాల ద్వారా నగదు పంపిణీ కార్యక్రమాన్ని తాడేపల్లిలోని సీఎం క్యాంప్ కార్యాలయం నుంచి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి బుధవారం బటన్ నొక్కి ప్రారంభించారు.వీక్షణ సమావేశం ద్వారా జిల్లా కలెక్టర్లతోనూ రాష్ట్ర ముఖ్యమంత్రి మాట్లాడారు.పేద విద్యార్థుల ఉన్నత చదువుల కొరకు రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రోత్సాహం ఇస్తుందని జిల్లా కలెక్టర్ చెప్పారు. ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకుని విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు. జగనన్న విదేశీ విద్యా దీవెన పథకం ద్వారా 12 మంది ఇతర దేశాలకు వెళ్లి విద్యనభ్యసిస్తున్నారని తెలిపారు. వీరికి రూ.1.35 కోట్ల నిధులను ప్రభుత్వం విడుదల చేసిందన్నారు.అలాగే సివిల్ సర్వీసెస్ అభ్యర్థులను ప్రోత్సహిస్తూ ఇద్దరికి రూ.3లక్షల నగదు విడుదల చేసిందన్నారు. ప్రతిభావంతులైన విద్యార్థులకు ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. విద్యారంగంలో రాష్ట్ర ప్రభుత్వం విప్లవాత్మక మార్పులు తెచ్చిందని శాసనమండలి సభ్యురాలు పోతుల సునీత అన్నారు. భావి భారత పౌరులుగా ఎదుగుతున్న విద్యార్థులకు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి బంగారు బాటలు వేస్తున్నారని కితాభిచారు.పేదలైన ఎస్సీ,ఎస్టీ,బిసి విద్యార్థులను ప్రభుత్వం ఎంతగానో ఆదుకుని,వారి విద్యకు ప్రోత్సాహాన్ని అందిస్తుందన్నారు.సంక్షేమ పథకాలను లబ్ధిదారులకు నేరుగా అందిస్తూ అవినీతి, అక్రమాలను అరికట్టారని వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సాంఘిక సంక్షేమ సాధికారత అధికారిని జె.రాజదిబోరా, జిల్లా బిసి సంక్షేమ శాఖ ఇన్చార్జి అధికారి బి.అర్జునరావు,సహాయ సంక్షేమ శాఖ అధికారులు, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

పంట నష్ట వివరాల నివేదికను అధికారులకు అందిస్తాం

విశాలాంధ్ర- పర్చూరు: తుఫాను కారణంగా కురిసిన వర్షాలకు నష్ట పోయిన పంట వివరాల నివేదికను ఉన్నతాధి కారు లకు అందిస్తామని సహాయ వ్యవసాయ సంచా లకులు నాగభైరు మోహనరావు తెలిపారు. బుధవారం మండలంలోని బోడవాడ, అడుసుమల్లి, రమణాయపాలెం గ్రామాలలో జనిగిప పంట నష్ట వివరాలను తెలుసుకున్నారు. ఆర్బీకేలలో 22లోపు నివేదికలను ప్రదర్శిం చాలని, ఈనెల 26 లోపు జిల్లా ఉన్నతాధికారులకు నివేదికను అందిస్తామని తెలిపారు. శనగ పంట నష్టపోయిన రైతులకు 80 శాతం రాయితీపై శనగలు అందిస్తామని తెలిపారు. వీరివెంట మండల వ్యవసాయ అధికారి ఎస్.రామమోహనరెడ్డి, విఏఏలు ఉన్నారు.

అంగన్వాడీలు బిక్షాటనతో నిరసన

విశాలాంధ్ర - చెరుకుపల్లి : ఎన్నికలలో ఇచ్చిన హామీని నిలబెట్టు కొని ఎంతోకాలంగా తాము ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరిం చాలని కోరు కుంటూ రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడీ వర్కర్స్ హెల్పర్స్ సమ్మె తొమ్మిదో రోజుకు చేరింది.స్థానిక మండల తహసీల్దార్ కార్యాలయం వద్ద రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు సంఘ సభ్యులు నిరసన చేపట్టారు. పురవీధులలో తిరుగుతూ భిక్షాటన చేస్తూ వినూత్నంగా తమ నిరసన తెలియజేశారు. తమ సమస్యలు పరిష్కరించకుండా తాత్సారం చేస్తూ తమపై ఎదురు దాడి చేస్తున్న ప్రభుత్వ పెద్దలు మంచి మనసుతో తమ బాధలను అర్థం చేసుకుంటారని ఆశిస్తున్నామని సంఘ మండల శాఖ అధ్యక్షురాలు ఎం.మల్లేశ్వరి అన్నారు. ఆమె మాట్లాడుతూ కనీస వేతన చట్టం అమలుచేసి ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న తమ కుటుంబాలను ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో చైతన్య, సంతోష కుమారి, మంగాదేవి, వాణి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు విద్యా వైజ్ఞానాన్ని పెంపొందించుకోవాలి

విశాలాంధ్ర - యద్దనపూడి : విద్యార్థులు విద్యాతో పాటు వైజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని ఎంఈఓలు పుల్లెల సుబ్రహ్మణ్యేశ్వర రావు,చెరుకూరి గోపి అన్నారు. స్థానిక ఉన్నత పాఠశా లలో జరిగిన మండల స్థాయి సైన్స్ ఎగ్జిబిషన్‌లో వారు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి తమ మేధో శక్తిని పెంపొందించు కోవాలని,విద్యార్థులలో నైపుణ్యాలను పెంపొందిస్తాయి. ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి జిల్లా రాష్ట్రస్థాయిలో అవకాశాల లభిస్తాయి.విద్యార్థులలో శాస్త్రీయ నైపుణ్యాన్ని వెలికి తీయటానికి, సృజనాత్మకతను పెంపొందించేందుకు దోహదపడతాయని వీటి ద్వారా విద్యార్థులు భావి శాస్త్రవేత్తలుగా ఎదిగేందుకు అవకాశం ఉందన్నారు.ఈ కార్య్ర కమంలో ప్రధాన ఉపాధ్యాయులు దేవేందర్ రావు,ఉపాధ్యాయులు పి.సి.హెచ్ కాలేషా వలి,బి.నాగరాజు కుమారి,బి సిరిపల్లి,జి. అశ్వని, ఈ.సాలెం రాజు తదితరులు పాల్గొన్నారు.

నవశకం సభకు భారీగా తరలిన తెలుగు తమ్ముళ్లు

విశాలాంధ్ర - చీరాల రూరల్ : తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన పాదయాత్ర ముగింపు సందర్భంగా విజ యనగరం జిల్లా భోగా పురం మండలం పోలి పల్లిలో నిర్వహిస్తున్న యువగళం నవశకం సభకు చీరాల నుండి తెలుగు తమ్ముళ్లు భారీ ఎత్తున తరలివెళ్లారు. నియోజకవర్గ తెదేపా ఇంఛార్జి,చోడవరం నియోజకవర్గ పరిశీలకులు ఎం.ఎం కొండయ్య పర్యవేక్షణలో వివిధ వాహనాల్లో నవశకం సభకు బయలుదేరారు. నియోజక వర్గం నుండి బస్సులు,కారులు, వివిధ వాహనాల్లో, చౌడవరం నియోజకవర్గం నుండి 600 ఆటోలు,కారులతో భారీ ర్యాలీగా సభా ప్రాంగణానికి బయలుదేరారు. చీరాలలో వాహనాలకు యువ నాయకులు ఎం.గౌరీ అమర్ నాథ్ జండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు నాతాని ఉమామహేశ్వరరావు,చోడవరం ఇంఛార్జి బత్తుల తాతయ్యబాబు, తెదేపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సన్మానం

విశాలాంధ్ర - చీరాల రూరల్ : ఎన్ఆర్అండ్ పీఎం హైస్కూల్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో క్రీడా మైదానంలో వాకింగ్ సభ్యురాలు ఇస్తర్ల సుభాషిణిని 2024-25 సంవ త్సరమునకు ఇన్నర్ వీల్ క్లబ్ డిస్ట్రిక్ట్ 315 ఎడిటర్‌గా ఎన్నికైన సందర్భంగా,గీతా సంస్థ అధినేత వలివేటి మురలీకృష్ణ జిల్లాలో ప్రజల అవసరార్థం 200 సిమెంట్ బల్లలను ఏర్పాటు చేసిన సందర్భంగా ఘనంగా సన్మానించారు. వాకింగ్ సభ్యులు అభినందనలు తెలిపారు. అమరా వీరాంజ నేయులు, పోలుదాసు రామకృష్ణ, దేగల తిరుపతిరావు,గ్రంధి నారాయణ మూర్తి, పచ్చిపులుసు బదరి,చింతా రమేష్, జాలాది కృష్ణ,మామిడాల శ్రీనివా సరావు, డి.వి.సురేష్, పి.వెంకటస్వామి, కె.వాసుబాబు,రవి,వాకింగ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.